Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక :12 | పేజీలు 8 | వెల : 5 | శనివారం 28 జూన్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్: చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/-

బ్లాక్ & వైట్ పేజీ
బ్యాక్ పేజీ : 20,000/-
ఇన్నర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ పేజీ : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.






నేను యోగా గురు అయితే..బాబు రాజకీయ గురు

అభివృద్ధిలో ఆయో విజనరీ నేత

సూపర్ కంప్యూటర్ లాంటి మేధస్సు ఆయన సొంతం

ఎపిలో టూరిజం అభివృద్ధికి కృషి చేస్తా

బాబా రాందేవ్ వెల్లడి

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ నా లక్ష్యం

## టూరిజానికే అతిపెద్ద భవిష్యత్

## పర్యాటకంగా ఎపిని అభివృద్ధి చేస్తా

## సిఎం చంద్రబాబు నాయుడు

విజయవాడ:ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే తన లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. విజయవాడలో నిర్వహించిన టూరిజం కాన్క్లేవ్ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఆగస్టు 15లోగా అన్ని సేవలను ఆన్‌లైన్‌లో అందిస్తామని తెలిపారు. ఆధ్యాత్మికవేత్తగా ఉన్న బాబా రామ్‌దేవ్ సమాజానికి సేవ చేస్తున్నారని కొనియాడారు. పర్యాటక శాఖకు సలహాదారుగా ఉండాలని బాబా రామ్‌దేవ్‌ను కోరారు

విజయవాడలో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో అనారోగ్య సమస్యలకు యోగా పరిష్కారమని, యోగా నిత్య జీవితంలో భాగం కావాలన్నారు. ప్రధాని మోడీ యోగాను దేశంలో ప్రమోట్ చేస్తున్నారు. అంతర్జాతీయ యోగా డే ఇంత గ్రాండ్ గా జరుగుతుందని ఎవరూ ఊహించలేదని.. కానీ 3 లక్షలకు పైగా విశాఖపట్నంలో పాల్గొని గిన్నిస్ రికార్డ్ సృష్టించారన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ లో వెల్నెస్ కి చిరునామా అవుతుంది. అందరికి యోగ అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నాం. రామ్ దేవ్ బాబాను ఏపీకి టూరిజం సలహాదారుగా ఉండాలని కోరుతున్నానని అన్నారు. కమ్యూనిజం.. సోషలిజం.. క్యాప్టిలిజం.. అన్ని ఇజాలు పోయాయని.. టూరిజం ఒక్కటే మిగిలిందని నేను ఎప్పుడో చెప్పాను. నేను గతంలో టెక్నాలజిని ప్రమోట్ చేశాను. గతంలో బిల్ గేట్స్ తో సమావేశం తర్వాత హైదరాబాద్ లో సెంటర్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాట్సాప్ లో 700 కు పైగా సేవలు అందుబాటులో ఉన్నాయి. టూరిజం ఒక్కటే ఉద్యోగాలు ఇవ్వగలదు. ప్రకృతి ఆహారం, యోగతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో తిరుపతి, శ్రీశైలం తో పాటు అనేక పుణ్య క్షేత్రాలు ఉన్నాయన్నారు.

అలాగే కొనసీమ, రాజమండ్రి గోదావరి, మదనపల్లి హార్స్ లీ హిల్స్ వంటి ప్రదేశాలు ఉన్నాయన్నారు. టూరిజం భవిష్యత్ లో గేమ్ చేంజర్ అన్నారు. టూరిజంలో పెట్టుబడులు జిఎస్టీ మినహాయింపు ఉంటుందన్నారు. మోడల్ టూరిజానికి ఏపీ చిరునామాగా ఉంటుందని, ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ప్రస్తుతం ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో కేవలం 20 వేల హోటల్ రూమ్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయని.. భవిష్యత్ లో హోటల్ రూమ్స్ 50 వేలకు పెరగాలన్నారు. ఆంధ్రప్రదేశ్ టూరిజంలో ప్రపంచం లోనే నెంబర్ 1 అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఏపీలో నదులు వాటర్ ఫ్రంట్ టూరిజం అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటాయని అన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఊరట

జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ

తొందపాటు చర్యలు వద్దని హైకోర్టు ఆదేశం



2 లో



2 లో

మిషన్ వాత్సల్య..పీఎం బాల సంరక్షణ యోజన కింద రూ.10 లక్షల ఆర్థిక సాయం

# అన్నపూర్ణ క్యాంటీన్... బిఆర్ఎస్ పథకమా ?

ఇప్పుడు ఇందిర పేరును పెట్టడంలో ఆంతర్యం

కాంగ్రెస్ తీరుపై సర్వత్రా విమర్శలు

అప్పడున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. తర్వాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కేంద్రాల సంఖ్యను విస్తరించినప్పటికీ, పేరును మాత్రం మార్పు చేయలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం, ఈ కేంద్రాలకు ఇందిరా గాంధీ పేరిట 'ఇందిరా క్యాంటీన్లు'గా పునర్నామకరణ చేయాలని నిర్ణయించింది.



2 లో



2 లో

## పేద విద్యార్థుల ఆకలి మంటలు

భోజనం పెట్టకుండా గోస పెడుతున్నారు: కెటిఆర్

నిన్న జూరాల..నేడు మంజీర సర్కార్ అసమర్థతకు నిదర్శనం

మాజీమంత్రి కెటిఆర్ విమర్శలు



2 లో

## ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్

అనవసర నేతలను విచారిస్తున్న సిట్

ఫిర్యాదు చేసిన తనను మాత్రం దూరం పెట్టారు

దుబ్బాక నుంచే ట్యాప్ అయినట్లు పలుమార్లు ఫిర్యాదు

మెద్ బిజెపి ఎంపి రఘునందన్ రావు వెల్లడి




హైదరాబాద్‌లో జగన్నాథుడి రథయాత్ర.. భారీగా పాల్గొన్న నగరవాసులు హైదరాబాద్‌లో జగన్నాథుడి రథయాత్ర ఘనంగా కొనసాగుతోంది. ఇస్కాన్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్, లోయర్ ట్యాంక్ బండ్ వద్దనున్న ఇస్కాన్ మందిరాల నుంచి వేర్వేరుగా ఈ కార్యక్రమాలు కొనసాగాయి. నగరవాసులు భారీగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు



హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు ంచలన నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ ఐఏఎంసీకు చేసిన భూ కేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు, ప్రస్తుత భవనం నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను కూడా హైకోర్టు కొట్టేసింది. హైదరాబాద్ రాయదుర్గంలోని సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను హైకోర్టు కొట్టేసింది. ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లపై జనవరిలో వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వివాదాలు కేవలం న్యాయస్థానాల్లో నే కాకుండా.. బయట కూడా పరిష్కరించుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నా యన్నారు. ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు శుక్రవారం వెలువరించింది.

ఐఏఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు

# పేద విద్యార్థుల ఆకలి మంటలు

**భోజనం పెట్టకుండా గోస పెడుతున్నారు: కెటిఆర్**



హైదరాబాద్, ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు భోజనం పెట్టకుండా వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 'అన్నపు రాశులు ఒకచోట, ఆకలి మంటలు ఒకచోట .. హంస తూలికలు ఒకచోట, అలసిన దేహాలు ఒకచోట' అని కవి కాళోజీ నారాయణరావు చెప్పినట్లు తెలంగాణలో పరిస్థితి నెలకొని ఉందన్నారు. అందాల పోటీల్లో విందులకు ప్లేటు భోజనం రూ.లక్ష, వేములవాడలో కాంగ్రెస్ సభకు ఆలయ ఆదాయంతో ప్లేటు భోజనం రూ.36 వేలు, ఒక్కో పట్టుపంచెకు రూ.10 వేలు ఖర్చు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాఠశాలలు, గురుకులాలు, విశ్వవిద్యాలయా ల్లో విద్యార్థులకు కనీసం ప్టటెడన్నం కూడా పెట్టడం లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు అంటూ వందల కోట్లు దండుకునేందుకు టెండర్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఉన్న గురుకులాలు, విశ్వవిద్యాలయాలలో భోజనం పెట్టకుండా గోస పెడుతున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ.. భావి తెలంగాణ భవిష్యత్తును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలిపెడుతున్నది. నాడు దేశానికి దిక్సూచిలా నిలిచిన తెలంగాణ విద్యావ్యవస్థ.. నేడు ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారి విద్యార్థులను అవస్థలు పెడుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. జాగో విద్యార్థి జాగో.. జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

**నిన్న జూరాల..నేడు మంజీరా**

హైదరాబాద్: జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకానితనంతో జూరాల ప్రాజెక్టును డేంజర్‌లోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం వల్లే వరుసగా నిన్న జూరాల ప్రాజెక్టుకు, నేడు మంజీరా బ్యారేజీకి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సందర్శించి సమర్పించిన నివేదికను ప్రభుత్వం నిర్లక్ష్యంగా పక్కనపెట్టడం క్షమించరాని నేరం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, ఆప్రాన్ కొట్టుకుపోవడం, స్పెల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్టు ఎస్డీఎస్ఏ నివేదిక గుర్తించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం మరో దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఎస్డీఎస్ఏ నివేదిక చెప్పినా మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయక పోవడం, నేడు ఎస్డీఎస్ఓ నివేదిక అందినప్పటికీ మంజీరా బ్యారేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం.. ఈ కాంగ్రెస్ సర్కారు అలసత్వానికే కాదు.. దుర్మార్గపు వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం అని నిప్పులు చెరిగారు కేటీఆర్. రానున్న రోజుల్లో పైనుంచి మంజీరాలో వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురై చివరికి డ్యామ్‌ను కూడా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తవచ్చని నిపుణులు అంచనా వేస్తున్న క్రమంలో ఇకనైనా ఈ చిల్లర రాజకీయాలు మాని అటు మేడిగడ్డ బ్యారేజీని, ఇటు మంజీరా బ్యారేజీని వెంటనే రిపేర్ చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ సర్కారుపై ఉందని కేటీఆర్ అన్నారు. బ్యారేజీల సామర్థ్యానికి మించిన వరద వచ్చిన సందర్భాల్లో ఆ ఒత్తిడిని తట్టుకోలేకే పిల్లర్లకు పగుళ్లు వచ్చినట్టు ఎస్డీఎస్ఓ గుర్తించింది. సరిగ్గా మేడిగడ్డ వద్ద కూడా ఊహించని వరద పోటెత్తడం వల్ల అక్కడ కూడా ఇదే తరహాలో పగుళ్లు ఏర్పడ్డాయి. కానీ దీన్ని అసెంబ్లీ ఎన్నికల వేళ భూతద్దంలో చూపించి అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌పై బురదజల్లాయి. మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పియర్స్‌కు వచ్చిన పగుళ్లపై నానాయాగీ చేసిన కాంగ్రెస్–బీజేపీ నేతలు మంజీరా బ్యారేజీ పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు, బ్యారేజీల్లో స్వల్ప రిపేర్లు వస్తే, అప్పటికప్పుడు వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారే తప్ప కాళేశ్వరంపై కక్షగట్టినట్టు ఏ ప్రభుత్వాలు గతంలో వ్యవహరించలేదు. పరిపాలన చేతకాక కేవలం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెల్లదీస్తున్న ఈ ముఖ్యమంత్రి మంజీరా, మేడిగడ్డ వంటి తాగు సాగునీటి బ్యారేజీలను రిపేర్లు చేయకుండా వదిలేస్తే, సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ సర్కారును చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని కేటీఆర్ హెచ్చరించారు. చివరకు జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్



**హైదరాబాద్:** దుబ్బాక ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని.. మొట్ట మొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు. మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిదగుడ్డు తప్ప చర్యలు ఉండవని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. రోజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆర్భాటాలు తప్ప మరొక్కటి లేదని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బెదిరింపు కాల్స్‌పై విచారణ జరుగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారని తెలిపారు. నియోజకవర్గానికి వెళ్లినప్పుడు సమాచారం ఇస్తే ఎస్కార్ట్, ముగ్గురు సిబ్బందిని ఇస్తామన్నారన్నారు. కాంగ్రెస్ 18 మాసాల పాలనపై సమీక్షించు కోకుండా రోజుకొక కొత్త కథతో ముందుకు వస్తోందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ మేయర్ ఐదు రూపాయల భోజనం పేరు మారుస్తున్నట్లు ప్రకటించారని.. అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లను ఇందిరమ్మ పేరు పెట్టడం దౌర్భాగ్యమన్నారు. ఇందిరమ్మ పేరు చెబితే ఎమ్జ్గ÷న్సీ గుర్తుకు వస్తుందనే ఇంగిత జ్ఞానం లేకుండా ఇందిరమ్మ పేరు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మేయర్ దృష్టి పెట్టాల్సింది కుక్కల బెడద, సమస్యలపైన కానీ పేర్ల మార్పు మీద కాదు అంటూ హితవుపలికారు. పథకాల పేర్లు మార్చడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు తప్పితే ఇళ్ళు లేని వాళ్లకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలకు సవాల్ విసురుతున్న.. ఇళ్లులేని వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని నిరూపించాలన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామానికైనా వెళ్లి పరిశీలించాలన్నారు. 'కవిత ఎవ్వరూ.. కవిత బీసీనా. అధికారంలో ఉన్న పదేళ్లు ఎందుకు బీసీలు గుర్తుకురాలేదు. బీసీలకు అధ్యక్ష పదవి, ఎల్పీనేత పదవులు ఇవ్వకుండా బీసీ ఉద్యమం చేస్తామంటే ఎట్లా? మతపరమైన రిజర్వేషన్లు తొలగిస్తే.. రాజ్యాంగ సవరణ చేస్తాం' అని ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్ కు ఊరట



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కు ఊరట లభించింది. గుంటూరు జిల్లా జగన్ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందటంతో నమోదైన కేసులో జగన్ క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఇక, తదుపరి విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. సింగయ్య మృతి కేసులో వైఎస్ జగన్ సహా వైసీపీ నేతలు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ లు మీద ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. జగన్ ఈ కేసులో ఏ2గా ఉన్నారు. జగన్ తో పాటు కారులో ప్రయాణించిన ఎంపీ వైవీ సుబ్బారెడ్డి జగన్ పీఏ, మాజీ మంత్రి పేర్ని నాని, విడదల రజినిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఐదుగురు కూడా క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం పిటిషనర్లపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని వచ్చే మంగళవారానికి తదుపరి విచారణ వాయిదా వేసింది. ఇక, పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కారు ప్రమాదం జరిగితే కారు డ్రైవర్ కాకుండా ప్రయాణికులకు ఏం సంబంధం అని హైకోర్టు ప్రశ్నించింది. పర్మిషన్ సందర్భంగా కొన్ని కండిషన్స్ పాటించాలని చెప్పినా.. జగన్ పాటించలేదని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. చాలా జాగ్రత్తలు తీసుకున్నా కుంభ మేళాలో ప్రమాదం జరిగింది కదా? అని న్యాయస్థానం పేర్కొంది. ప్రమాదానికి ప్రయాణికులు ఎలా బాధ్యత వహిస్తారనీ న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సింగయ్య మృతి కేసులో జగన్ పర్యటనకు ఇచ్చిన పర్మిషన్ నిబంధనలకు ఉల్లంఘించినట్టు కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. విచారణలో పోలీసులు సేకరించిన ఆధారాలు కోర్టుకు అందజేయానికి సమయం కావాలని ప్రభుత్వం కోరింది. సింగయ్య ప్రమాదానికి గురైన సమయంలో అంబులెన్స్ కి, పోలీసులకు సమాచారం ఇవ్వలేదని కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. ఘటన జరిగినపుడు ఒక కారుగా చెప్పిన పోలీసులు తర్వాత ఎస్పీ వచ్చిన తర్వాత జగన్ ప్రయాణిస్తున్న కారు అని చెప్పి సెక్షన్లు మార్చినట్టు కోర్టుకు జగన్ న్యాయవాదులు తెలిపారు. కేవలం రాజకీయ కక్ష సాధింపుతో ఈ కేసు నమోదు చేశారనీ జగన్ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. జగన్ కు సరైన బందోబస్తు ఇవ్వటం లేదని ఈ అంశంపై దాఖలైన 2 పిటిషన్లు హైకోర్టులో విచారణ దశలో ఉన్నాయని జగన్ న్యాయవాదులు కోర్టుకు చెప్పారు. జగన్ పర్యటనలో 3 కార్లు, 100 మందికి అనుమతి ఇస్తే వందల కార్లు, వేలమందితో పర్యటన జరిపారని ప్రభుత్వం కోర్టు దృష్టికి తెచ్చింది. జగన్ పర్యటనలో ముగ్గురు చనిపోయారని కానీ సింగయ్య మృతిపై మాత్రమే తాము కేసు నమోదు చేశామని కక్ష సాధింపు అయితే ముగ్గురు మృతికి సంబంధించి కేసు నమోదు చేసే వాళ్ళమని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది..

## అన్నపూర్ణ క్యాంటీన్...బిఆర్ఎస్ పథకమా ?



హైదరాబాద్: ప్రజలకు ఏం చేస్తే మేలు జరుగుతుందో అన్న ఆలోచన మాని పేర్లను మార్చే పనిలో పాలకులు పడ్డారు. గతంలో ఎపిలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును వైఎస్ రాజశేఖర్ రెడ్డి యూనివర్సిటీ జగన్ మార్చారు. కడను వైఎస్ఆర్‌గా మార్చారు. ఇప్పుడు తెలంగాణలో అవసరం లేకున్నా కొన్ని పేర్లు మార్చడంపై ప్రజలు ఛీదరించుకుంటున్నారు. హైదరాబాద్ నగరంలోని రూ.5 అన్నపూర్ణ భోజన కేంద్రాలకు త్వరలోనే కొత్త రూపు రాబోతోంది. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇటీవల తీసుకున్న కీలక నిర్ణయం మేరకు, ఇవి ఇకపై 'ఇందిరా క్యాంటీన్లు'గా పిలుస్తారు. అన్నపూర్ణ అన్నది ఎంతోమంచి పేరు. దీనిని తొలగించి ఇందిర అని తగిలించడం బుద్ధి తక్కువ పని తప్ప మరోటి కాదు. ఇలా మార్చామని ఎవరూ కోరలేదు. కెబిఆర్ పార్క పేరును మార్చాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉంది. దానిని పట్టించుకోలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సమయంలో ఈ భోజన కేంద్రాలు ప్రారంభమయ్యాయి. అప్పటినుంచి 'అన్నపూర్ణ' పేరుతో ప్రజలకు వినియోగంలో ఉన్నాయి. అప్పుడున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. తర్వాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కేంద్రాల సంఖ్యను విస్తరించినప్పటికీ, పేరును మాత్రం మార్పు చేయలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం, ఈ కేంద్రాలకు ఇందిరా గాంధీ పేరిట 'ఇందిరా క్యాంటీన్లు'గా పునర్నామకరణ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం మధ్యాహ్న భోజనానికి మాత్రమే ఈ కేంద్రాలు సేవలందిస్తున్నాయి. త్వరలోనే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను కూడా రూ.5కే అందించేలా చర్యలు చేపడుతున్నారు. భోజన కేంద్రాల మెనూనూ తిరిగి డిజైన్ చేస్తున్నారు. ప్రతి ప్లేట్‌లో 400 గ్రాముల అన్నం, 120 గ్రాముల సాంబార్, 100 గ్రాముల కూరగాయ కూర, 15 గ్రాముల ఊరగాయను సమతుల్యంగా చేర్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఇకపై ఈ కేంద్రాలను తాత్కాలిక షెడ్‌ల నుంచి శాశ్వత కట్టడాలుగా మార్చే పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం చాలా కేంద్రాలు తుప్పుపట్టిన షెడ్‌ల్లో, శిథిలావస్థలో ఉన్న గదుల్లో నిర్వహించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఒక కమిటీని ఏర్పాటు చేసి నివేదిక తీసుకుంది. అందులో పేర్కొన్న సూచనల ఆధారంగా పునః నిర్మాణ చర్యలు చేపట్టనున్నారు. భవిష్యత్తులో కొత్త క్యాంటీన్లను కూడా ప్రారంభించాలన్న ఆలోచనతో ఉంది. ఇప్పటివరకు ఈ అన్నపూర్ణ కేంద్రాల ద్వారా దాదాపు 10 కోట్ల భోజనాలు పేదలకు అందించినట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో ఆకలితో ఉన్న ప్రజలకు ఈ క్యాంటీన్లు పెద్ద ఆశ్రయంగా నిలిచినట్లు గుర్తు చేశారు. అయితే హఠాత్తుగా పేరు మార్చాలన్న తీరు మాత్రం విమర్శలకు గురవుతోంది. ఇదో పనికిమాలిన చర్యగానే అందరూ ఖండించాలి.

## ప్రజల ఎజెండాను విస్మరిస్తున్న పాలకులు !

ప్రజల ఆకాంక్షలకోసం పోరాడుతాం...ప్రజల సమస్యలపై చిత్తశు ద్ధితో పనిచేస్తామని ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు లక్ష్యాలను విస్మరించాయి. అధికారం రాకముందు ఒకలా, వచ్చిన తరవాత మరోలా వ్యవహరించి ప్రజలకు గుదిబండగా మారాయి. అధికారాన్ని కుటుంబ వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీతంగా అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల అవినీతి వ్యవహారాలే అని చెప్పు కోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆదరణ పొందలేదు. ఉమ్మడి ఎపిలో బిఆర్ఎస్, వైకాపాలు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపాయి. కానీ అప్పులు చేసి రాష్ట్రాలను కుప్ప చేసి వెళ్లాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ కూడా అప్పులపైనే కాలం వెళ్లదీస్తోంది. అప్పులు చేయకుండా ముందుకు అడుగు వేయలేని దుస్థితిలో రాష్ట్రాలు ఉన్నాయి. ఉచిత పథకాలు, పందేరాలతో రోజురోజుకు ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదే పాలనగా, ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. మోడీ అవినీతి పాలన అంటూ బిజెపి ప్రచారం చేసుకుంటున్నా...ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. నిత్యావసర ధరలు, నిరుద్యోగంపై చర్చించే దమ్ము లేదు. ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలు ఇప్పుడు బలపడ్డా వారు కూడా మోడీ భజనలో తరించిపోతున్నారు. చంద్రబాబు, నితీశ్ కుమార్ ఈ కోవలోకి చెందినవారుగా చూడాలి. ఇకపోతే మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. ఎమర్జెన్సీ గురించి ఇంకా మాట్లాడాల్సిన అవసరం లేదు. అయితే ఆనాటి చీకటి రోజులు అంటూ ఉపన్యాసాలు గుప్పిస్తున్నారు. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు కొందరు మొగ్గ చూపారు. దీంతో ఆ పార్టీ బలమైన విపక్షంగా ఎదగింది. పథకాలు, ప్రజల ప్రయోజనాలు పట్టించుకుంటే కాంగ్రెస్ ఎదిగే అవకాశం లేకుండా పోయేది. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కుతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం కావడానికి పరిస్తితులే కారణమని గుర్తించాలి. ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. అయినా మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరని గుర్తించాలి. చంద్రబాబు గతంలో అలిగి కాంగ్రెస్ జెండా పట్టుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి. అందువల్ల మోడీ క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు హైదరాబాద్ మెట్రో విస్తరణ, కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణ వంటి విషయాల్లో ప్రజల అవసరాలను చూడాలి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ప్రజల సమస్యలను విస్మరిస్తే బిజెపికి కీడు జరగగలదు. స్థాని క బిజెపి నేతలు కూడా అభివృద్ధికి సంబంధించి పనుల విషయంలో కీలకంగా ఉండాలి. కేవలం డబుల్ ఇంజిన్ సర్కారే శరణ్యమని కబుర్లు చెప్పడం మానుకోవాలి. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. కేజ్రీవాల్ తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్న వేళ గుజరాత్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఓ స్థానం గెలవడం ఆశ్చర్యం కలిగించక మానదు. ప్రస్తు పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ గొడుగు కిందకు చేరి బలంగా మారుతాయి. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన కారణంగగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది.

## జగన్ కాన్వాయ్ ఢీకొని సింగయ్య మృతి

గుంటూరు: రెంటపాళ్లలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో సింగయ్య అనే వృద్ధుడు మాజీ సీఎం కారు కింద నలిగి మృతి చెందిన కేసులో పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా జగన్ రెడ్డి వాహనాన్ని రవాణా శాఖ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. సింగయ్య మృతిపై ఇప్పటికే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో జగన్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంలో ఉంచారు. ఈ క్రమంలో ఏపీ 40 డీహెచ్ 2349 వాహనం ఫిట్ నెస్‌ను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఎంవీఐ గంగాధర ప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు జరిగాయి. కాగా.. ఇటీవల రెంటపాళ్ల పర్యటనకు జగన్ వచ్చిన సందర్భంగా గుంటూరు ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన ప్రమాదంలో వైసీపీ అధినేత కారు కింద పడి సింగయ్య అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై గుంటూరు నల్లపాటు పీఎస్‌లో కేసు నమోదు అవగా.. ఏ1గా డ్రైవర్ రమణారెడ్డి, ఏ2గా జగన్ మోహన్ రెడ్డి, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, విడుదల రజినీ, పేర్నినాని పేర్లు చేర్చారు. ÷ిసు నమోదు అనంతరం నల్లపాడు పోలీసులు సింగయ్య మృతికి కారణమైన జగన్ ప్రయాణించిన కారును తాడేపల్లికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఆ కారును గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉంచారు. ఈరోజు గుంటూరుకు చెందిన రవాణా శాఖ అధికారులు.. జగన్ కారు ఫిట్ నెస్‌ను చెక్ చేశారు. ఆర్టీవోకు చెందిన మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ గంగాధర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఓ టీం గుంటూరు ఎస్పీ కార్యాలయానికి వచ్చి జగన్ వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనం ఫిట్‌గా ఉన్నట్లు రవాణా శాఖ అధికారులు నిర్ధారణకు వచ్చారు. యితే జగన్ వాహనం విషయంలో గుంటూరు ఎస్పీ రెండు రకాల ప్రకటనలు చేసిన విషయం తెలిసిందే. తొలుత జగన్ పర్యటన రోజు 0001 సఫారీ వాహనం ఢీకొని సింగయ్య మృతిచెందారని ప్రకటించారు. నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే పడి సింగయ్య మృతి చెందిన వీడియో బయటకు రావడంతో గుంటూరు ఎస్పీ మరోసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జగన్ వాహనం కింద పడే సింగయ్య మృతి చెందినట్లు చెప్పారు. అలాగే ఈ ప్రమాదానికి సంబంధించి డ్రైవర్ రమణారెడ్డి, జగన్‌తో పాటు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. దీనిపై గుంటూరు జిల్లా పోలీసులపై కూడా అనేక విమర్శలు వచ్చిన నేపథ్యంలో.. తదుపరి విచారణలో ఎలాంటి తప్పిదాలు జరుగకుండా చూడాలని గుంటూరు పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు ఏపీ హైకోర్టులో మాజీ సీఎం జగన్‌కు స్వల్ప ఊరట లభించింది. సింగయ్య మృతి ఘటనలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని హైకోర్ట్‌లో జగన్ క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు.

## మిషన్ వాత్సల్య..పీఎం బాల సంరక్షణ యోజన కింద రూ.10 లక్షల ఆర్థిక సాయం



తూర్పుగోదావరి: కొవిడ్ సమయంలో తల్లిదండ్రుల్ని కోల్పోయిన తూర్పుగోదావరి జిల్లా వాసికి కేంద్రం ఆర్థిక సాయం చేసింది. కొవ్వూరు మండలం దొమ్మేరుకు చెందిన సుమామణికి రూ.10 లక్షల చెక్కును ఏపీ భాజపా అధ్యక్షురాలు పురేందేశ్వరి అందజేశారు. మిషన్ వాత్సల్య–పీఎం బాల సంరక్షణ యోజన–పీఎం కేర్ కింద ఈ చెక్కును అందజేసిట్లు ఆమె తెలిపారు. ఈ విధంగా కేంద్రం ఆర్థిక సాయం చేయడం దేశంలోనే తొలిసారి. మరో రూ.10 లక్షల వడ్డీ డబ్బులు సుమామణి కుమార్తెకు అందేలా చర్యలు తీసుకున్నట్లు పురందేశ్వరి వివరించారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా మిగతా డబ్బులు అందించినట్లు అధికారులు వెల్లడించారు.

Postal Licence No. L/(KNL/3-19(D). 2016 - 2018

ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

# సంపాదకీయం

## ప్రజల ఎజెండాను విస్మరిస్తున్న పాలకులు !

ప్రజల ఆకాంక్షలకోసం పోరాడుతాం...ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తామని ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు లక్ష్యాలను విస్మరించాయి. అధికారం రాకముందు ఒకలా, వచ్చిన తరవాత మరోలా వ్యవహరించి ప్రజలకు గుదిబండగా మారాయి. అధికారాన్ని కుటుంబ వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీతంగా అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల అవినీతి వ్యవహారాలే అని చెప్పు కోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు. ఉమ్మడి ఎపిలో బిఆర్ఎస్, వైకాపాలు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపాయి. కానీ అప్పులు చేసి రాష్ట్రాలను కుప్ప చేసి వెళ్లాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ కూడా అప్పులపైనే కాలం వెళ్లదీస్తోంది. అప్పులు చేయకుండా ముందుకు అడుగు వేయలేని దుస్థితిలో రాష్ట్రాలు ఉన్నాయి. ఉచిత పథకాలు, పందేరాలతో రోజురోజుకు ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదే పాలనగా, ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. మోడీ అవినీతి పాలన అంటూ బిజెపి ప్రచారం చేసుకుంటున్నా...ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. నిత్యావసర ధరలు, నిరుద్యోగంపై చర్చించే దమ్ము లేదు. ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలు ఇప్పుడు బలపడ్డా వారు కూడా మోడీ భజనలో తరించిపోతున్నారు. చంద్రబాబు, నితీశ్ కుమార్ ఈ కోవలోకి చెందినవారుగా చూడాలి. ఇకపోతే మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. ఎమర్జెన్సీ గురించి ఇంకా మాట్లాడాల్సిన అవసరం లేదు. అయితే ఆనాటి చీకటి రోజులు అంటూ ఉపన్యాసాలు గుప్పిస్తున్నారు. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు కొందరు మొగ్గు చూపారు. దీంతో ఆ పార్టీ బలమైన విపక్షంగా ఎదగింది. పథకాలు, ప్రజల ప్రయోజనాలు పట్టించుకుంటే కాంగ్రెస్ ఎదిగే అవకాశం లేకుండా పోయేది. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కుతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం కావడానికి పరిస్తితులే కారణమని గుర్తించాలి. ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. అయినా మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరని గుర్తించాలి. చంద్రబాబు గతంలో అలిగి కాంగ్రెస్ జెండా పట్టుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి. అందువల్ల మోడీ క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు హైదరాబాద్ మెట్రో విస్తరణ, కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణ వంటి విషయాల్లో ప్రజల అవసరాలను చూడాలి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ప్రజల సమస్యలను విస్మరిస్తే బిజెపికి కీడు జరగగలదు. స్థాని క బిజెపి నేతలు కూడా అభివృద్ధికి సంబంధించి పనుల విషయంలో కీలకంగా ఉండాలి. కేవలం డబుల్ ఇంజిన్ సర్కారే శరణ్యమని కబుర్లు చెప్పడం మానుకోవాలి. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. కేజ్రీవాల్ తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్న వేళ గుజరాత్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఓ స్థానం గెలవడం ఆశ్చర్యం కలిగించక మానదు. ప్రస్తు పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే

ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ గొడుగు కిందకు చేరి బలంగా మారుతాయి. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన కారణంగగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్‌ను దెబ్బతీసారు. ఈ క్రమంలో ప్రజలకు మేలు చేసే విధంగా పాలనా తీరు మారాల్సి ఉంది. ప్రంతీయ పార్టీలకయినా, కాంగ్రెస్, బిజెపిలకయినా ఇదే వర్తిస్తుంది. ఇది గమనించని రోజు ఏ పార్టీ అయినా ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

## విమాన ప్రమాద బాధితులకు సాయం

న్యూఢిల్లీ: ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించేలా ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేయాలని టాటా సన్స్ బోర్డును అనుమతి కోరింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదన తీసుకొచ్చినందుకు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ సభ్యులను అభినందించినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనంలో వెల్లడించింది. ఈ సమావేశానికి టాటా ట్రస్ట్ నామినీలు నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్‌సింగ్ హాజరయ్యారు. ఈ ట్రస్ట్‌కు రూ.500 కోట్లు కేటాయించేలా అనుమతులు కోరింది. ఈ విమాన దుర్ఘటనను టాటా సంస్థ చాలా సీరియస్‌గా తీసుకొంది. ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతను నేరుగా టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తన చేతుల్లోకి తీసుకొన్నట్లు వార్తలొస్తున్నాయి. సంస్థకు ఈ దుర్ఘటన పెనుసవాలుగా మారడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రతను అంచనా వేయడం, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటివి ఆయన పరిధిలోకి రానున్నాయి. తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా రంగంలోకి దిగి వాటిని ఎదుర్కోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో

వస్తున్న సంప్రదాయం. 1989లో టాటాస్టీల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకొని దాదాపు 50 మంది చనిపోయారు. నాడు జేఆర్‌డీ టాటా స్వయంగా రంగంలోకి దిగి ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇక టాట్గా ÷నాన్స్ కుంభకోణం, 26/11 తాజ్ హోటల్‌పై ఉగ్రదాడి సందర్భంగా ఆ వ్యవహారాలను నాటి ఛైర్మన్ రతన్ టాటా స్వయంగా పర్యవేక్షించారు. ఎన్.చంద్రశేఖరన్‌కు కూడా టీసీఎస్‌ను సంక్షోభాల నుంచి బయటపడేసిన రికార్డు ఉంది. ఇక తాజ్ హోటల్‌పై ఉగ్రదాడులు జరిగిన వేళ కూడా టాటా గ్రూప్ ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. బాధిత ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలంపాటు ఆర్థిక, నైతిక మద్దతును అందించింది. వాస్తవానికి తొలుత టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు వేర్వేరు ట్రస్ట్‌లను ఏర్పాటుచేయాలని భావించింది. వీటిల్లో ఒకటి భారతీయ బాధితుల కుటుంబాలను చూసుకొనేందుకు కాగా.. మరొకొటి విదేశీ బాధితుల కుటుంబాల కోసం. తాజాగా ట్రస్ట్‌కు కేటాయించే సొమ్ముతో 271 బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించడం, క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాలు తీర్చడానికి వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసే అవకాశం ఉంది. ఇదే భారత, విదేశీ బాధితుల కుటుంబాలకు నేరుగా సాయం చేస్తుంది. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ సీఎఫ్‌వో పీబీ బాలాజీ నేతృత్వం వహించనున్నారు. ఆయనకు నియంత్రణ సంస్థలు, ఫైనాన్షియల్, కార్పొరేట్ గవర్నెన్స్‌లో మంచి అనుభవం ఉంది.

## గోనెగండ్ల ఏపీ మోడల్ స్కూల్ సీట్ల సర్దుబాటు విషయంలో అవినీతికి పాల్పడిన ప్రిన్సిపల్ ను వచ్చారణ చేసి సస్పెండ్ చేయాలి..!

**%DEO% శామ్యూల్ పాల్ కి ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాలు %RUSF RPSF..!**

**మా పైనే సవాల్ విసిరి నా ప్రిన్సిపాల్ నేనే రాజు నేనే మంత్రి అంటున్న ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి..!మెరిట్ ప్రకారం వచ్చినవారికైనా ఇస్తా వారి కంటే తక్కువ వచ్చిన వారికైనా ఇస్తా మీరెవరు నాకు చెప్పడానికే అంటున్న ప్రిన్సిపాల్..!**

కర్నూలు జిల్లా ఉత్తేజిత



గోనెగండ్ల జూన్ 27 శుక్రవారం మండలం లో ఉన్నటువంటి ఏపీ స్కూల్ ప్రిన్సిపాల్ సీట్ల సర్దుబాటు విషయంలో అవినీతికి పాల్పడిన ప్రిన్సిపల్ ని సస్పెండ్ చేయాలని ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాజ్ రాష్ట్ర కార్యదర్శి ఆఫ్రిది ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ డీఈఓ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది డీఈఓ సానుకూలంగా స్పందించి విచారణ జరిపించి విద్యార్థులకు తగిన న్యాయం చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ గోనెగండ్ల మండలం ఏపీ మోడల్ స్కూల్ లో సీట్ల విషయంలో ప్రిన్సిపల్ అవకతవకలు చేయడం జరిగింది మెరిట్ ఉన్న విద్యార్థులకు కాకుండా మెరిట్ లేనటువంటి విద్యార్థులకు సీట్లు ఎలా ఇస్తారని మెరిట్ ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఈ పిల్లలకు సీటు వచ్చింది అని వారు చెప్పడం జరిగింది టిసి తీసుకుని రమ్మని చెప్పగా ఆ తల్లిదండ్రులు కొన్ని రోజుల తర్వాత వేరే పాఠశాలలో చదువుతున్నటువంటి ఆ విద్యార్థుల టీసీ తీసుకొని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దగ్గరికి రాగా ఆమె సీట్లు అయిపోయినాయి అని మీ సీట్లు వేరే విద్యార్థులకు ఇచ్చేసామని వారు అనడం దారుణమని మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి నేను చేసిందే న్యాయం చేసిందే

చట్టం అని ఆమె తాను ఇష్టానుసారంగా చెప్పుకొని రావడం జరిగిందని హాస్టల్ విషయాల్లో అయితే తమకు అనుకూలమైనటువంటి విద్యార్థులకు ఇస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలను గంగలో కలపడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కావున మీరు ఆమెపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని వారు హెచ్చరించారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు

## ఎమ్మిగనూరు జూన్ 27వ తేదీ సంజీవయ్య నగర్ ప్రజలకు తాగునీరు కటకట తక్షణమే తాగునీరు ట్యాంకుల ద్వారా సరఫరా చేయాలి నిర్లక్ష్యం వహిస్తే మున్సిపల్ కార్యాలయం ముట్టడి సిఐటియు

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



ఎమ్మిగనూరు జూన్ 27 శుక్రవారం పట్టణంలో శివారు ప్రాంతమైన సంజీవనయ నగర్ రాఘవేంద్ర నగర్ వ్యవసాయ కూలీలు ఉండే ప్రాంతంలో తాగునీరు సౌకర్యం నోచుకోని జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తుపరిచారు సిఐటియు డివైఎఫ్ఐ నాయకులు బి రాముడు బి రవికుమార్ సర్వే చేసిన సందర్భంగా ఈ ప్రాంతంలో మున్సిపల్ అధికారులు ప్రజల పట్ల వివక్షత చూపిస్తూ తాగునీరు ట్యాంకులు పంపించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు కూటమి ప్రభుత్వం 140 కోట్ల రూపాయలు తాగునీటి పైప్లైన్ల కోసం వచ్చిందని కానీ నేటికీ ఈ ప్రాంత ప్రజలకు శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు శాసనసభ్యులు ఎమ్మిగనూరు పట్టణము ప్రజలకు రెండు పూటలా తాగునీరు సౌకర్యం కల్పిస్తామని పలు సభల్లో ప్రజలకు హామీలు ఇచ్చారని కానీ ఆచరణలో ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో 1,40,000 జనాభాకు కేవలం మూడు ట్యాంకర్ల ద్వారా తాగునీరు సప్లై చేస్తున్నారని దీనివల్ల శివారు ప్రాంతంలో ఉండే పేదలకు సరైన సమయంలో తాగునీరు సౌకర్యం ట్యాంకర్లు పంపించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు తక్షణమే ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు సరిపోయే సుమారు పది ట్యాంకర్లైన ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యం ఇబ్బందులు రాకుండా మున్సిపల్ అధికారులు శాసనసభ్యులు చొరవ చూపాలని సిఐటియు డివైఎఫ్ఐ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత ప్రజలు కా లి బిందెలతో నిరసన తెలిపారు





గౌరవనీయులైన సి.ఐ.ఈరన్న అన్నగారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు పోలీస్ శాఖలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ....

మీ... కదిరికోట ఆదెన్న ,ఎమ్మిగనూరు, కర్నూలు జిల్లా.




## 22వ రోజు బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో %DSC% అభ్యర్థులకు మధ్యాహ్న భోజన వసతి విజయవంతం

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి

:ఎమ్మిగనూరు. జూన్ 27 శుక్రవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో %DSC% అభ్యర్థుల కోసం నిత్యం నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన వసతి ఈరోజుతో 22వ రోజుకు చేరుకుంది. అభ్యర్థుల శ్రమను ఆదరిస్తూ, వారి ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారి సూచనల మేరకు ఈ కార్యక్రమం ప్రతిరోజూ విజయవంతంగా కొనసాగుతోంది.ఈరోజు ముఖ్య అతిథిదులుగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి ,పట్టణ కార్యదర్శి గురవయ్య మహబూబ్ భాష మునిసిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహమ్మద్ హాజరై అభ్యర్థులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు , మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్, ఎమ్మిగనూరు మండల యువ నాయకులు ఎమ్మిగనూరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్.యండి.షరీఫ్ పట్టణ మహిళా నాయకురాలు లతా రెడ్డి సోషల్ మీడియా జిల్లా సభ్యులు కదిరికోట రాజ్ కుమార్, తదితరులు పాల్గొని, సేవా కార్యక్రమానికి మద్దతు తెలియజేశారు.

## క్రిష్ణదొడ్డిలో క్షయ (టిబి) వ్యాధి నియంత్రణ క్యాంపు

సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్



సి.బెళగల్ మండలం క్రిష్ణదొడ్డి గ్రామంలో సి.బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మిథున్ కుమార్ రెడ్డి, సి.బెళగల్ డివిజన్ టిబి సూపర్వైజర్ నాగమహేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం క్షయ (టిబి) వ్యాధి నియంత్రణ కొరకు ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. 60 సంవత్సరాలు వయసు పైబడిన వారికి బిపి, షుగర్, ఆయాసం, దగ్గు లక్షణాలు ఉన్నవారికి 104 వాహనం దగ్గర గళ్ళ పరీక్షలు నిర్వహించారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలల పాటు ఉచితంగా మందులు పంపిణీ చేసి పోషకాహారం కోసం ప్రభుత్వం ప్రతినెల 1000 రూపాయల చొప్పున చెల్లిస్తుందని తెలిపారు. తగు జాగ్రత్తలు తీసుకుంటే క్షయ వ్యాధిని ఆరు నెలల్లోపు పూర్తిగా నయం చేయవచ్చని డాక్టర్ మిథున్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ ప్రసాద్ రెడ్డి, టీబి సూపర్వైజర్ నాగమహేంద్ర, ఎంఎల్హెచ్పి లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ రథయాత్ర సంబరం

పూరి: ఒడిశాలోని పూరీలో జగన్నాథ రథయాత్ర అట్టహాసంగా, శోభాయమానంగా ప్రారంభమైంది. ఏటా ఆషాఢ మాసం శుక్ల పక్ష ద్వితీయ తిథి పర్వదినాన జగన్నాథుని రథయాత్రను చేపడతారు. ఈ విశ్వవ్యాప్త భారీ రథయాత్రను వీక్షించేందుకు ఇందులో పాల్గొనేందుకు దేశవిదేశాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. పూరీనగర వీధులన్నీ జై జగన్నాథ్! అనే భక్తుల నినాదాలతో ప్రతిధ్వనించాయి. భారీ జనసందోహం రాకను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తీర ప్రాంతం వెంబడి విస్తృత స్థాయిలో బలగాలను మోహరించింది. నగరాన్ని హై-సెక్యూరిటీ జోన్‌గా మార్చారు. ఎఐ ఆధారిత నిఘా, రియల్ టైమ్ టెక్నాలజీతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సుందరరథంపై కొలువుదీరిన జగన్నాథుడు, ఆయన సోదరుడు బలభద్రుడు, సోదరి దేవి సుభద్రలు గుండిచా ఆలయానికి ఊరేగింపుగా తరలివెళతారు. ఇక్కడ జగన్నాథుడు, బలభద్రుడు, దేవి సుభద్రలు వారం రోజుల పాటు సేదతీరతారు. ఆ తర్వాత బహుదా యాత్ర ద్వారా ప్రధాన ఆలయానికి తిరిగి వస్తారు. కాగా, ఈ భారీ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రభుత్వ యంత్రాంగం అత్యాధునిక భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసింది. పదివేలకు పైగా సిబ్బందిని తీరం వెంట మోహరించింది. కీలక ప్రాంతాలలో 275 కంటే ఎక్కువ ఎఐ ఆధారిత సిసి కెమెరాలను అధికారులు ఏర్పాటు చేశారు. భారీ జనసందోహం పాల్గొంటున్నందున్నఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడానికి ఒడిశా పోలీసులు ఎనిమిది కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు దళాలతో సహా సుమారు 10,000 మంది సిబ్బందిని మోహరించారు.

# పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ కి అన్ని విధాలుగా సహకరిస్తాం- ఎమ్మెల్యే కోట్ల

బేతంచర్ల :ఉత్తేజిత ప్రతినిధి:





బేతంచర్ల మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ పున: ప్రారంభానికి శుక్రవారం డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి,లు హాజరై సిమెంట్ లారీ లోడింగ్ ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ కి అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు.నంద్యాల ఎంపీ మాట్లాడుతూ పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ మూతపడినప్పుడు నుండి ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి,ఇంత పెద్ద ఫ్యాక్టరీ మూతపడడం చాలా బాధాకరమని ఆయన వెంటనే పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీకి అన్ని విధాలుగా సహకరించి మళ్లీ పున:ప్రారంభించిన ఎమ్మెల్యేకి మనమందరం సహకరించాలని ఆమె అన్నారు.అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,హాజరై ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్లో లక్షలలో ఫీజులు కట్టాలి అలాంటిది మీకు రెసిడెన్షియల్ స్కూల్లో ఎలాంటి ఫీజులు లేకుండా మీకు మంచి విద్యను అందించేందుకు ప్రభుత్వం ఇలాంటి స్కూల్స్ ను ఏర్పాటు చేసిందని అలాంటి స్కూల్లో మీరు బాగా చదువుకొని డాక్టర్స్ గా టీచర్స్ గా ఇంజనీర్లుగా అయ్యి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆశయాలని ఆశలను నెరవేర్చాలని వారన్నారు.అనంతరం విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోఆర్డిఓ నరసింహులు,ఎంఈఓ సోమశేఖర్,గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ దేవేంద్ర కుమార్,సూపరెంట్ దస్తగిరి బాబు,నాయకులు ఎల్లనాగయ్య,బుగ్గన ప్రసన్నలక్ష్మి,పోలూరు రాఘవరెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,చిన్న రాముడు,సుభాన్,వాసు,కార్మికులు రామసుబ్బయ్య,మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై అత్యాచారాలు నేరాలపై సదస్సు..డీఎస్పీ

సమాజంలో మహిళలను గౌరవించాలి.. డీఎస్పీ

మద్యం సేవించి వాహనాలు నడపరాదు ..

మైనర్లు వాహనాలు నడిపోతే చర్యలు తప్పవు

హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

వడ్డెమాన్ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆత్మకూరు డీఎస్పీ

నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జూన్ 27







: ప్రస్తుత సమాజంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆత్మకూరు డీఎస్పీ రామంజీ నాయక్ ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు నేరాలపై

నంద్యాల జిల్లా ఎస్ పి అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు డీఎస్పీ రామంజీ నాయక్ సూచనలతో నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై పూజారి తిరుపాల్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యువత నగదు కోసం దొంగతనాలు, చైన్ స్నాచర్, చెడు అలవాట్లకు గురై తప్పుదారి పడుతున్నారని వారిని సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలన్నారు . గ్రామాలలో అలజడులు సృష్టిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు . అన్ని నియోజకవర్గాల కన్నా నందికొట్కూరు నియోజవర్గం కుల మతాలకు అతీతంగా భిన్నమైనదన్నారు .మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని, ద్విచక్రవాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. గ్రామంలో ఎవరు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు అతివేగంగా నడుపుతూ, రోడ్డుప్రమాదాలకు గురవుతున్నారన్నారు. మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని కుటుంబంలో ఒక వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగి కోల్పోతే ఆ బాధ ఎవరు భరించలేనిదన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని , త్రీ వీలర్ , ఇతర వాహనాలు నడిపే వారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్టా సత్యం రెడ్డి , గ్రామ సర్పంచ్ రామచంద్రుడు ,పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, చెన్నయ్య, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల దోపిడీపై స్పందించని విద్యాశాఖ

ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి హర్షవర్ధన్

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ జూన్ 27




కార్పొరేటు, ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజుల దో పిడి చేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు స్పందించడంలేదు ఫీజుల దోపిడి అరికట్టకపోతే ఉద్యమాలకు సిద్ధమవుతావని ఎస్ఎఫ్ఐ నందికొట్కూరు డివిజన్ కార్యదర్శి హరి వర్ధన్ విద్యాశాఖను హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ...నందికొట్కూరు మండలంలో ఉన్న కార్పొరేట్, ప్రవేట్, పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ బెల్టు, షూ వంటి వాటి పేర్ల తొ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను నడుపుతున్నారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల రక్తాన్ని జలగల్లగా పిలుస్తున్నారని ఆరోపించారు. విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాల పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో వ్యాపారం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారము గుర్తింపు పొందిన పాఠశాలలో ప్రభుత్వ పాఠ్య పుస్తకాలలోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి అని తెలిపారు. దీనికి సంబంధించి పాఠశాలలు విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఈఓ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి అయితే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాల విక్రయాలలో ప్రవేట్ పాఠశాల యజమాన్యాలు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నాయి అని అన్నారు. ఇంత జరుగుతున్న మండలంలోని మండల విద్యాశాఖ అధికారులు నోరు మెదపద లేదని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలో కనీసం మౌలిక వసతులు కల్పించకుండా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు నడుపుతున్నారని వారు అన్నారు. దీంతో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో చదివించాలని కోరిక ఉన్న తల్లితండ్రులు ఫీజులను చూసి భయపడుతున్నారు . ఇప్పటికైనా జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు ప్రతి పాఠశాలలను తనిఖీ చేసి, పుస్తకాల పేరుతో వ్యాపారం చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షం లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శేషాద్రి నాయుడు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో టిడిపి పార్టీకి తిరుగులేదు

## ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో టిడిపి ముఖ్య నాయకుల సమావేశం

## ఎమ్మెల్యే గిత్త జయసూర్య

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూన్ 27



భూమి ఆకాశమున్నంతవరకు టిడిపిపార్టీకి తిరుగులేదు.తెలుగుదేశం పార్టీ బలం చేకూరి ఎందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శుక్రవారం నందికొట్కూరు లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో టౌన్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.రాష్ట్రంలో కోటి సభ్యత్వాలు ఉన్న పార్టీ టీడీపీ అని కుటుంబ సాధికార సర్వేలో ఉన్న ప్రతి ఒక్కరు ముఖ్యమైన వారే అని అన్నారు. టిడిపి కార్యక్రమాలలోప్రతి ఒక్క నాయకుడు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తకు న్యాయం చేస్తాం

అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు బూతు ఇన్చార్జిలుగా కో ఇన్చార్జిలుగా ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని ఐదువేల ఓటర్లకు ఒక యూనిట్ నెంబర్ను పెట్టుకోవడం జరిగిందని అన్నారు.అదేవిధంగా క్లస్టర్ ఇన్చార్జికి 20వేలకు ఒకరు కేటాయించడం జరిగిందని వారికి కూడా ప్రత్యేకంగా ఒకరిని కేటాయించేందుకు ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన అందిస్తున్నారు.ప్రభుత్వ పథకాలు,కార్యక్రమాలను నాయకులు,కార్యకర్తలు ప్రజలకు వివరించాలి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, కౌన్సిలర్ భాస్కర్,ముత్తు, జావలి,ప్రభు కుమార్, లాయర్ జాకీర్,కళాఖర్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి గురించి వివరిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ : శుభం బన్సల్





తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,జూన్ 27:

నేటి శుక్రవారం ఉదయం విజయవాడ లోని మురళి ఫార్చ్యూన్ హోటల్ నందు జరిగిన జీఎఫ్ఎస్టీ టూరిజం కాంక్లేవ్‌లో తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ పాల్గొని తిరుపతి జిల్లా పర్యాటక రంగం గురించి పి .పి. టి ద్వారా వివరిస్తూ .. గతేడాది తిరుపతి కి టూరిజంలో భాగంగా సుమారుగా 4 కోట్ల మంది విచ్చేయగా అందులో సుమారు 2.6 కోట్ల మంది తిరుమల దర్శనం చేసుకున్నారని తెలిపారు. సెంటిమెంట్ ఎనాలిసిస్ వ్యవస్థ ద్వారా పర్యాటకులు ఎక్కువగా సందర్శిస్తున్న ప్రదేశాలు, వారికి నచ్చిన విషయాలు, అలాగే అభివృద్ధి చేయాల్సిన అంశాలను గుర్తించామని అన్నారు.ఈ విశ్లేషణ ఆధారంగా పర్యాటక అనుభవాన్ని మరింత మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటున్నామనీ అన్నారు. అంతేకాకుండా పర్యాటక రంగంలో తిరుపతి జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ముందంజలో ఉందని మరింత అభివృద్ధి చెందుటకు తగినన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పర్యాటకులకు అధిక ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో పర్యాటక రంగాన్ని రాష్ట్రంలోనే కాకుండా దేశం లోనే ముందంజలో నిలిపేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. అదనంగా, %ఔష్ఫ్‌రాూజాూజాూ% ఆధారిత సూచనలు, వర్చువల్ రియాలిటీ (%VR%), ఆల్టర్నేట్ రియాలిటీ (%AR), AI% వంటి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అనుభవాలను అందిస్తున్నామని మరియు ఇంటి వద్ద కూర్చొన్న వారు కూడా మన ప్రాంతీయ వారసత్వాన్ని ఈ విధంగా అనుభవించగలుగుతున్నారని తెలిపారు. పర్యాటకుల భద్రత కోసం అత్యవసర %SOS% ఫీచర్లను కూడా ప్రవేశపెడుతున్నామని అన్నారు. మన రాష్ట్రం భౌగోళికంగా గొప్ప

సంపదను కలిగి ఉందని, ప్రాచీన దేవాలయాలు, కోటలు మరియు గౌ. ముఖ్యమంత్రి గారి మార్గదర్శనంలో ప్రారంభమైన కాలానుగుణ అభివృద్ధి కార్యక్రమాలు దీనికి నిలువెత్తు సాక్ష్యాలని, వీటిని నూతన సాంకేతికతతో సమర్పించేందుకు మేము సంకల్పబద్ధంగా పనిచేస్తున్నామని అన్నారు.

# జూలై మాసంలో తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఉత్సవాలు ....

తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, జూన్ 27.



జూలై 01న పుబ్బ నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీదేవి, భూదేవి, శ్రీ ఆండాళ్ సమేత శ్రీవారు శ్రీ పెద్దజీయంగార్ మఠానికి వేంచేపు చేస్తారు.జూలై 01న పుష్పయాగానికి అంకురార్పణం, జూలై 02న పుష్పయాగ మహోత్సవం. జూలై 01, 02 తేదీలలో ఊంజల్ సేవ రద్దు. జూన్ 26 నుండి జూలై 05 వరకు తిరుపతి జీ.ఎస్. మాడ వీధులలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పెరియాళ్వార్ ఉత్సవం జూలై 04, 11, 18 తేదీల్లో శుక్రవారాల్లో సాయంత్రం 6 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారు / పుండరీక వల్లీ అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. జూలై 06 - 08వ తేదీ వరకు జ్యేష్టాభిషేకం జూలై 10న పౌర్ణమి గరుడ సేవ. జూలై 13 తేదీ శ్రవణం నక్షత్రాన్ని పురస్కరించుకుని సాయంత్రం 06.00 గంటలకు శ్రీ శ్రీదేవి, శ్రీ భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. జూలై 16న ఆణివార ఆస్థానం. జూలై 19 - 28వ తేదీ వరకు శ్రీ ఆండాళ్ తిరువాడుపురం ఉత్సవం. జూలై 25వ తేదీన శ్రీ చక్రత్వాళ్వార్ , శ్రీ ప్రతివాది భయంకర అన్నన్ వర్ష తిరునక్షత్రం జూలై 29న ఉత్తర నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.

# జూలై నెలలో ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో విశేష ఉత్సవాలు

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూన్ 27



జూలై 10న పౌర్ణమి సందర్భంగా ఉదయం 9.30 గం.లకు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం జూలై నెలలో దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష ఉత్సవాలు జూలై 01న పుబ్బ నక్షత్రం సందర్భంగా ఆండాళ్ అమ్మవారికి సా.3.30 గం.లకు స్నపనం, సా.5.00 గం.లకు గ్రామోత్సవం జూలై 02న ఉత్తర నక్షత్రం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి సా. 3.30 గం.లకు స్నపనం, సా.5 గం.లకు ప్రాకారోత్సవం జూలై 13న శ్రవణా నక్షత్రంగా ఉ. 6.30 స్నపనం, ఉదయం. 10.గం.లకు కళ్యాణోత్సవం, సా.5. శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి వారికి గ్రామోత్సవం. జూలై 24న పునర్వసు నక్షత్రం సందర్భంగా సా.3.30 గం.లకు స్నపనం, సా.5.గల. గ్రామోత్సవం జూలై 28న పుబ్బ నక్షత్రం సందర్భంగా ఆండాళ్ అమ్మవారికి సా.3.30 గం.లకు స్నపనం, సా. 05.00 గం.లకు గ్రామోత్సవంజూలై 29న ఉత్తర నక్షత్రం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి సా. 3.30 గం.లకు స్నపనం, సా.5 గం.లకు ప్రాకారోత్సవం ప్రతి శనివారం సా. 05 గం.లకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారికి గ్రామోత్సవం

# విద్యార్థుల జీవితాలను కాలరాస్తున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నీ సస్పెండ్ చేయాలిలిబి ఆర్ యూ ఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



గోనెగండ్ల జూన్,27 శుక్రవారం మండలంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నీ విధులు నుంచి తొలగించాలి అని ఆర్ యూ ఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్ లు రాష్ట్ర కార్యదర్శులు రఘునాథ్, ఆఫ్రిది లు స్థానిక ఎమ్ ఈ ఓ -1 రామాంజనేయులు కి వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి అడ్మిషన్స్ కోరుకు ప్రవేశ పరీక్షలు నిర్వహించగా అందులో అధిక మార్కులు తో విద్యార్థులు పాస్ అవ్వగా వారికీ సీట్లు కేటాయించకుండా తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులుకీ సీట్ను ఇవ్వడం జరిగింది అని, దీన్నీ బట్టి తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థుల తల్లితండ్రులు నుంచి ముడుపులు తీసుకునట్లు అర్థమవుతుంది. అలాగే మిగతా తరగతులు విద్యార్థుల అడ్మిషన్స్ ను తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులుకు సీట్లు ఇస్తుంది.అలాగే ఆ స్కూల్ లో గత వారం క్రితం ఫుడ్ పాయిజన్ అయి 6 మంది విద్యార్థులు కీ అస్వస్థత గురయ్యారని, డాక్టర్స్ ని సంప్రదించి వారిని వివరాలు అడగాగా చెడిపోయినా కోడి గుడ్లు తినడం తో విద్యార్థుల అస్వస్థత గురయ్యారు అని తెలిపారు. ఈ విషయం పై ఉన్నత అధికారులు ద్రుష్టి సారించి విచారణ జరిపించి విద్యార్థులు కీ న్యాయం చేయాలి అని అన్నారు. అనంతరం ఎమ్ ఈ ఓ సానుకూలంగా స్పందించి డి ఈ ఓ కి తెలుపుతాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నవాజ్,ఈరన్న తదితరులు పాల్గొన్నారు

## రేట్లు తగ్గించేందుకు..

గత ఏడాది క్రితం 24 క్యారెట్ల బంగారం రేటు రూ. 58,500 వద్ద ఉండగా అది ఇప్పుడు రూ. 78,700 దాటింది. అందుకు చాలా కారాణాలు ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ధరల పెరుగుదల, భౌగోళిక పరిస్థితులు, దేశాల మధ్య ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకుల పాలసీల వంటివి చాలా అంశాలు ఉంటాయి. ఇక పండగలు, పెళ్లిళ్లు, శుభకార్యాల వంటి ప్రత్యేక సందర్భాల్లో గిరాకీ పెరిగి బంగారం ధరలు మరింత పెరుగుతా యి. ఈ క్రమంలో బంగారం ధరల అంశం లోక్‌సభను తాకింది. బంగారం ధరలు తగ్గిం చేందుకు కేంద్రం ఏమైనా చర్యలు చేపట్టిం దా? అని ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సమాధానమిచ్చారు. 'కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే యూనియన్ బడ్జెట్ 2024-25 లోనే బంగారం దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించింది. బంగారం, ఆభారణాల లో దేశీయ విలువ జోడింపును పెంపొం దించడం, వినియోగదారులకు బంగారాన్ని మరింత సరసమైన దిగా చేయడమే ఈ నిర్ణయం లక్ష్యం.' అని తెలిపారు. బంగారం ధరల పెరుగుద´లను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తోదని తెలిపారు కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి. కానీ, పండగల డిమాండ్‌పై ధరల పెరుగుదల ప్రభావంపై ఎలాంటి కచ్చితమైన అంచనాలు వేయలేదని పేర్కొన్నారు. అలాగే బంగారం ధరల కట్టడి చర్యలు చేపట్టాలనే ఎలాంటి ప్రణాళికలు లేవని స్పష్టం చేశారు.

# జనవరి 31 వరకు గడువు పెంపు..




ప్రత్యక్ష పన్ను వివాదాల్ని పరిష్కరించుకునేందుకు అవకాశం కల్పించేలా తీసుకొచ్చిన వివాద్ సే విశ్వాస్ పథకం కింద ట్యాక్స్ సమస్యల పరిష్కారానికి ఇచ్చిన గడువును మరోసారి కేంద్రం పొడిగించింది. డిసెంబర్ 31వ తేదీ వరకు ఉన్న గడువును జనవరి 31 వరకు పొడిగిస్తున్నట్లు ఆదాయపు పన్ను శాఖ సోమవారం ఓ ప్రకటన చేసింది. ఆ వివరాలు ఇప్పుడే మనం తెలుసుకుందాం.

ప్రత్యక్ష పన్ను చెల్లింపులకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. తక్కువ మొత్తంలో ట్యాక్స్ చెల్లించేందుకు పన్ను చెల్లింపుదారులకు మరో అవకాశం కల్పించింది. ప్రత్యక్ష పన్ను చెల్లింపుల వివాదాల పరిష్కారం కోసం తీసుకొచ్చిన వివాద్ సే విశ్వాస్ స్కీమ్- 2025 గడువును పొడిగిస్తున్నట్లు ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం ప్రకటించింది. డిసెంబర్ 31తో ముగుస్తున్న ఈ గడువును జనవరి 31, 2026 వరకు పొడిగిస్తున్నట్లు సోమవారం ఓ ప్రకట చేసింది. దీంతో ఆదాయపు పన్ను చెల్లింపులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి మరో అవకాశం లభించినట్లయింది. ఒక వేళ గడువు పొడిగించకుంటే స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు 10 శాతం అదనపు ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకు వివాద్ సే విశ్వాస్ స్కీమ్ 2025కి దరఖాస్తు చేసుకోని ట్యాక్స్ పేయర్లకు ఇది బిగ్ రిలీఫ్ అని పన్ను అధికారులు చెబుతున్నారు.

'ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం 1961లోని సెక్షన్ 90లోని టేబుల్ కాలమ్ 3 ప్రకారం చెల్లించాల్సిన పన్నును నిర్ధారించేందుకు డైరెక్ట్ ట్యాక్స్ వివాద్ సే విశ్వాస్ స్కీమ్ 2024 గడువును డిసెంబర్ 31, 2024 నుంచి జనవరి 31, 2025కు పొడిగిస్తున్నాం. డైరెక్ట్ ట్యాక్స్ వివాద్ సే విశ్వాస్ స్కీమ్ 2025లోని సెక్షన్ 97, సబ్ సెక్షన్ 2కి దఖలు పడిన అధికారల మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్స్ సీబీడీటీ ఈ నిర్ణయం తీసుకుంది.' అని డిసెంబర్ 30, 2025రోజున ఓ సర్క్యులర్ జారీ చేసింది ఆదాయపు పన్ను శాఖ.

వారిపై 10 శాతం అదనపు పన్ను

వివాద్ సే విశ్వాస్ స్కీమ్ 2025 కోసం దరఖాస్తు చేసుకునేందుకు జనవరి 31, 2026 వరకు అవకాశం లభించింది. ఆలోపు అప్లై చేసుకున్నట్లయితే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 90 టేబుల్ కాలమ్ 3 ప్రకారం పన్ను ఎంత చెల్లించాలి అనేది నిర్ణయిస్తారు. కానీ, ఫిబ్రవరి 1, 2025 తర్వాత దరఖాస్తు చేసుకున్నట్లియితే కాలమ్ 4 నిబంధనల ప్రకారం పన్ను లెక్కింపు చేస్తారు. జనవరి 31లోపు దరఖాస్తు చేస్తే వివాదంగా మారిన పన్ను, వడ్డీ, పెనాల్టీ (కొత్త అప్పిలేట్ ప్రకారం)తో మొత్తంగా 100 శాతం మాత్రమే వివాదం ఉన్న ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అదే ఫిబ్రవరి 1 తర్వాత అయితే అదనంగా 10 శాతం అంటే 110 శాతం ట్యాక్స్ చెల్లించాల్సి వస్తుంది. అదే పాత అప్పిలేట్ నిబంధనల ప్రకారం అయితే ఫిబ్రవరి నుంచి 20 శాతం అదనంగా ట్యాక్స్ చెల్లించాల్సి వస్తుంది.

వివాద్ సే విశ్వాస్ స్కీమ్ 2025లో రెండు ఫారాలు ఉంటాయి. ఫారమ్-1 అనేది ట్యాక్స్ పేయర్లు తమ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలనుకుంటున్నామే తెలిపేందుకు ఉపయోగిస్తారు. ఇక ఫారమ్-2 అనేది ఫారం 1 ప్రకారం ఆదాయపు పన్ను శాఖ జారీ చేసే సెటిల్మెంట్ సర్టిఫికెట్. ట్యాక్స్ పేయర్లు విజయవంతంగా ట్యాక్స్ చెల్లింపులు చేసిన తర్వాత దీనిని జారీ చేస్తారు. జనవరి 31వ తేదీలోపు ఫారమ్ 1 సబ్మిట్ చేసినట్లయితే వారు అదనంగా 10 శాతం ట్యాక్స్ చెల్లించనక్కర్లేదు. అయితే, ఫారమ్ 2 జారీ చేసిన 15 రోజుల్లోపు అందులో సూచించిన ట్యాక్స్ మొత్తం చెల్లించాల్సి ఉంటుంది.

## క్రెడిట్ కార్డుతో రెంట్ కడితే..

ప్రస్తుతం డిబిట్ కార్డుల కంటే క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరిగినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. బ్యాంకులు సులభంగా క్రెడిట్ కార్డులు జారీ చేస్తుండడం, పలు ప్రత్యేక ప్రయోజనాలు ఉండడం వంటి కారణాలతో ఎక్కువ మంది వీటిని తీసుకుంటున్నారు. ఇక షాపింగ్, డైనింగ్, బిల్ పేమెంట్లకు విరివిగా వాడేస్తున్నారు. అయితే ఈ మధ్య కాలంలో ఇంటి అద్దె చెల్లింపులకు సైతం క్రెడిట్ కార్డు వినియోగిస్తున్నారు. నగదు కొరత ఉన్న సందర్భంలో క్రెడిట్ కార్డులు వినియోగించుకోవడం సహజమే. కానీ, కొందరు చేతిలో డబ్బులు ఉన్నా రెంట్ పేమెంట్ ఆప్షన్ వినియోగించుకుంటున్నారు. మరి రెంట్ పేమెంట్ల కోసం క్రెడిట్ కార్డులు ఉపయోగిస్తే ఎలాంటి లాభనష్టాలు ఉంటాయో తెలుసుకుందాం.

క్రెడిట్ కార్డుతో రెంట్ పే చేస్తే లాభాలు..

రెంట్ పేమెంట్ చేసేటప్పుడు క్రెడిట్ కార్డులను బట్టి క్యాష్ బ్యాక్‌లు, ట్రావెల్ పాయింట్లు వంటి రివార్డ్స్ లభిస్తాయి. అయితే, కార్డు, బ్యాంకును బట్టి మారుతుంటాయి. క్రెడిట్ కార్డు ద్వారా పెమెంట్ చేసి ఆ బిల్లు చెల్లించేందుకు 20- 45 రోజుల వరకు గడువు ఉంటుంది. ఎలాంటి వడ్డీ ఉండదు. ఈలోగా తిరిగి చెల్లించేస్తే సరిపోతుంది. ఆ వ్యవధిలో చేతిలో ఉన్న డబ్బులను ఇతర అవసరాలకు వాడుకోవచ్చు. క్రమంగా క్రెడిట్ కార్డు ద్వారా రెంట్ చెల్లిస్తే దీర్ఘకాలంలో మంచి క్రెడిట్ స్కోర్ నిర్మించుకునే అవకాశం ఉంటుంది. చేతిలో డబ్బులు లేని సమయంలో క్రెడిట్ కార్డ్ రెంట్ పేమెంట్ ఆప్షన్ ఉపయోగపడుతుంది. దీంతో ఇంటి ఓనర్‌కు సకాలంలో రెంట్ ఇచ్చినవారమవుతాం.

**ఈ నష్టాలూ ఉంటాయ్..**

క్రెడిట్ కార్డు ద్వారా రెంట్ పేమెంట్ చేస్తే థర్డ్ పార్టీ యాప్స్ కొంత ఛార్జీలు వసూలు చేస్తుంటాయి. దీంతో పాటు కొన్ని బ్యాంకులు సైతం రెంట్ పేమెంట్లపై 1 శాతం మేర ఫీ వసూలు చేస్తున్నాయి. ఇది అదనపు భారమేనని చెప్పాలి. ఇక రెంట్ చెల్లించి ఏదైనా కారణంతో సకాలంలో క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించకపోతే దాదాపు 30-42 శాతం వరకు వడ్డీ పడుతుంది. మరోవైపు క్రెడిట్ స్కోర్ లెక్కించడంలో క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో కీలకంగా మారుతుంది. అది 30 శాతం లోపే ఉండాలని నిపుణులు సూచిస్తుంటారు. ఒక వేళ రెంట్ పేమెంట్లతో పెద్ద మొత్తంలో పేమెంట్లు చేస్తే యుటిలైజేషన్ రేషియోపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. సీయూఆర్ రేషియో 30 శాతం మించితే క్రెడిట్ స్కోర్ పై ప్రభావం పడుతుంది. అలాగే క్రెడిట్ కార్డు ఉంది కదా అని చేతిలో ఉన్న డబ్బులను ఇతర అవసరాలకు వాడుకుంటుంటారు. దీంతో ఆర్థిక క్రమ శిక్షణ దెబ్బతింటుంది.

క్రెడిట్ కార్డుతో రెంట్ పేమెంట్ చేసేటప్పుడు ఎలాంటి లాభాలు ఉన్నాయి? నష్టాలను మించే రివార్డులు లభిస్తున్నాయా? అనే విషయాలు చూడాలి. మంచి రివార్డులు వస్తాయని అనుకుంటేనే రెంట్ పేమెంట్ చేయడం మంచిది. నగదు లేని సందర్భాల్లో, క్రెడిట్ కార్డ్ టార్గెట్ చేరుకునేందుకు వాడితే ప్రయోజనకరమే. కానీ, డబ్బులు అవసరమైన ప్రతి సారీ క్రెడిట్ కార్డు వాడేస్తే అప్పుల ఊబిలో కూరుకుపోవచ్చు. క్రెడిట్ కార్డును ఎంతో క్రమశిక్షణగా ఉపయోగించాలి. అప్పుడే ప్రయోజనం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# సుకన్య సమృద్ధి ఇన్వెస్టర్లకు బ్యాడ్‌న్యూస్..

చిన్న మొత్తాల పొదుపు పథకాలకు సంబంధించి కేంద్రం కీలక ప్రకటన చేసింది. ప్రస్తుత త్రైమాసికం డిసెంబర్ 31తో ముగిసిన నేపథ్యంలో.. జనవరి- మార్చి త్రైమాసికానికి గానూ ఈ పథకాల వడ్డీ రేట్లను ప్రకటించింది. ఇందులో సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ సీనియర్ సిటిజెన్స్ సేవింగ్స్ స్కీమ్స్ వంటివి ఉన్నాయి. చివరగా 2023 డిసెంబర్ నెలలో .. జనవరి- మార్చికిగానూ రెండు పథకాల వడ్డీ రేట్లు పెంచింది. మనం పెట్టుబడులు పెట్టేందుకు ఎన్ని ఆప్షన్లు ఉన్నా.. ఇప్పటికీ పోస్టాఫీస్ పథకాలు లేదా స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య ఎక్కువే. ఇక్కడ కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉంటుంది. నిర్దిష్ట వడ్డీ రేటు ప్రకారం గ్యారెంటీ రిటర్న్స్ వస్తాయి. ఎలాంటి రిస్క్ ఉండదని చెప్పొచ్చు. చిన్న మొత్తాల్లో కూడా డిపాజిట్లు చేయొచ్చు. లాంగ్ రన్‌లో పెద్ద మొత్తంలో రిటర్న్స్ అందించే ఎన్నో స్కీమ్స్ ఇందులో ఉన్నాయి. ఇంకా ప్రతి 3 నెలలకు ఓసారి ఇక్కడ వడ్డీ రేట్లను కేంద్రం సమీక్షించి.. పెంచడం లేదా తగ్గించడం లేదా స్థిరంగా ఉంచడం చేస్తుం టుంది. ఈ క్రమంలోనే తాజాగా.. అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికం ముగిసిన నేపథ్యంలో.. జనవరి- మార్చి క్వార్టర్‌కు గానూ.. ఈ పోస్టాఫీస్ పథకాల కొత్త వడ్డీ రేట్లను ప్రకటించింది. అయితే మరోసారి నిరాశే ఎదురైంది. వడ్డీ రేట్లను యథాతథంగానే ఉంచింది. దీంతో వడ్డీ రేట్లు పెరుగుతాయని ఆశలు పెట్టుకున్న వారికి మరోసారి నిరాశ ఎదురైంది. ఈ పోస్టాఫీస్ పథకాల్లో పబ్లిక్ ప్రావిడెంట్ అత్యంత ఆదరణ పొందిందని చెప్పొచ్చు. దీంట్లో వడ్డీ రేటు మాత్రం ప్రస్తుతం వార్షిక ప్రాతిపదికన 7.10 శాతంగా ఉంది. ఇది ఎప్పటినుంచో పెరుగుతుందన్న వాదన వినిపించినా.. పెరగట్లేదు. కొత్త సంవత్సరం వేళ ఇక్కడ వడ్డీ రేట్లు పెరుగుతాయని చూసిన వారికి నిరాశే కలిగింది. చివరిసారి కేంద్రం.. 2024 జనవరి- మార్చి త్రైమాసికంలో సుకన్య సమృద్ధి పథకం, మూడేళ్ల టెన్యూర్ పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ పథకం రేట్లను మాత్రమే పెంచింది. తర్వాత అప్పటినుంచి దాదాపు ఏడాది గడుస్తున్నా ఒక్క పథకం వడ్డీ రేటును కూడా మార్చలేదు.

'పీపీఎఫ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, సుకన్య సమృద్ధి యోజన వంటి స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ వడ్డీ రేట్లు.. జనవరి- మార్చి క్వార్టర్‌కు యథాతథంగానే ఉండనున్నాయి.' అని కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ చెప్పినట్లు పీటీఐ ద్వారా తెలిసింది.

మరోవైపు ఆడపిల్లల కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉన్న సుకన్య సమృద్ధి యోజన సహా సీనియర్ సిటిజెన్ల కోసం ఉన్న సీనియర్ సిటిజెన్స్ సేవింగ్స్ స్కీమ్ వడ్డీ రేట్లు ప్రస్తుతం 8.20 శాతంగా ఉండగా.. ఇదే అత్యధికం అని చెప్పొచ్చు. అయితే కొన్ని త్రైమాసికాలుగా ఈ పథకాల్లో వడ్డీ రేట్లు ఏం మారట్లేదు. పీపీఎఫ్‌లో ఆర్థిక సంవత్సరంలో కనీసం



రూ. 500 ఇన్వెస్ట్ చేయొచ్చు. వరుసగా 15 ఏళ్లు కట్టాలి. సుకన్య సమృద్ధి యోజనలో మాత్రం రూ. 250 తోనే అకౌంట్ తెరవొచ్చు. వీటిల్లో గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు ఇన్వెస్ట్ చేయొచ్చు. లో కూడా కనీసం రూ. 1000 ఉంటే చాలు. గరిష్టంగా రూ. 30 లక్షల వరకు ఇన్వెస్ట్ చేయొచ్చు. పాత పన్ను విధానంలో వీటిల్లో ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు ఆదా చేసుకోవచ్చు.

# ఒకప్పుడు కూలీ, ఇప్పుడు లాటరీ కింగ్..

లాటరీ బిజినెస్‌లో అవకతవకలు చేసిన ఆ వ్యక్తి ఏకంగా లాటరీ కింగ్‌గా ఎదిగాడు. ఇక లాటరీ బిజినెస్‌లో ఏటా రూ.15 వేల కోట్ల టర్నోవర్ జరిపినట్లు అధికారులు గుర్తించారు. అయితే అతడి బిజినెస్‌లో అవకతవకలు గుర్తించడంతో రంగంలోకి దిగిన ఈడీ అధికారులు సంచలన విషయాలు కనుగొన్నారు. ఆ లాటరీ కింగ్‌కు చెందిన రూ.1000 కోట్ల ఆస్తులను అటాచ్ చేశారు. లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్.. వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్-ఈడీ అధికారుల దర్యాప్తులో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. కొన్ని నెలల క్రితం ఎలక్షన్ బాండ్ల సమాచారం బయటికి వచ్చి సమయంలో లాటరీ కింగ్ శాంటియాగో మార్టినే పేరు దేశవ్యాప్తంగా మారుమోగింది. వివిధ పార్టీలకు ఎన్నికల బాండ్ల రూపంలో ఈ లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్.. ఏకంగా 5 ఏళ్లలోనే రూ.1300 కోట్లు వివిధ రాజకీయ పార్టీలకు అందించాడు. ఇదంతా లాటరీ బిజినెస్‌తో సంపాదించిందే కావడం గమనార్హం. అయితే లాటరీ బిజినెస్‌లో మోసాలకు పాల్పడి వేల కోట్ల సంపదను కూడబెట్టినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. అంతేకాకుండా ఒక్క ఏడాదిలోనే రూ.15 వేల కోట్లు సంపాదించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తులో వెల్లడైంది. ఈడీ దాడులతో శాంటియాగో మార్టిన్ ఆస్తులు, మోసాలు మొత్తం వెలుగులోకి వచ్చాయి.

ఫ్యూచర్ గేమింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థను స్థాపించిన శాంటియాగో మార్టిన్.. లాటరీల పేరుతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో 2014లో దీనిపై సీబీఐ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆ తర్వాత 2018లో శాంటియాగో మార్టిన్ సహా ఆయన బంధువులు,



ఫ్యూచర్ గేమింగ్ సొల్యూషన్స్‌లో పనిచేసిన ఉద్యోగులపై ఈడీ అధికారులు మనీలాండరింగ్ కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఇటీవల అతడి రూ.1000 కోట్ల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ క్రమంలోనే మరింత లోతైన దర్యాప్తు చేపట్టగా సంచలన విషయాలు బయటికి వచ్చాయి. లాటరీ బిజినెస్‌లో వచ్చిన అక్రమ సొమ్ముతో ఆస్తులు కొనేందుకు శాంటియాగో మార్టిన్ ఏకంగా 350కి పైగా బోగస్ కంపెనీలను ప్రారంభించినట్లు తేలింది. అంతేకాకుండా ఎన్నో కార్లు కొనుగోలు చేశాడు. లాటరీ టికెట్లు కొనే వారికి కచ్చితంగా లాటరీ తగిలే టికెట్లను విక్రయించి.. వారి నుంచి ఆస్తులను కొనుగోలు చేసేవాడని దర్యాప్తులో ఈడీ అధికారులు గుర్తించారు. అంతేకాకుండా.. తన బంధువులు, ఫ్రెండ్స్‌ను లాటరీ డిస్ట్రిబ్యూటర్లుగా నియమించాడు. వీళ్లు ప్రైజ్ విన్నింగ్ లాటరీ టికెట్లను తమ వద్దే ఉంచుకుని మిగతా టికెట్లను మాత్రమే అమ్మేవారు.

ఈడీ అధికారుల తనిఖీల్లో అలాంటి వందలాది టికెట్ల కట్టలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇక ఈడీ అటాచ్ చేసిన ఆస్తుల్లో కొన్నింటిని శాంటియాగో మార్టిన్ అమ్మేసినట్లు అధికారులు గుర్తించారు. లాటరీ టికెట్లు విక్రయించి.. ఫ్యూచర్ గేమింగ్ సంస్థ ఏడాదికి రూ.15వేల కోట్ల ఆదాయాన్ని పొందినా.. ప్రభుత్వానికి మాత్రం చాలా తక్కువ మొత్తంలో లాభాలను చూపించిందని ఈడీ వర్గాలు తెలిపాయి. ఇక ఈ ఫ్యాచర్ గేమింగ్ కంపెనీకి సిక్కిం ప్రభుత్వ లాటరీ స్కీమ్ నుంచే భారీగా లాభాలు వచ్చాయని.. ఆ తర్వాత స్థానంలో పశ్చిమ బెంగాల్ ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

భారత్‌కు పొరుగున ఉన్న మయన్మార్‌లో సాధారణ కూలీ అయిన శాంటియాగో మార్టిన్.. 1988లో భారత్‌కు వచ్చాడు. తమిళనాడులో లాటరీ వ్యాపారం ప్రారంభించి కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు విస్తరించాడు. ఆ తర్వాత ఈశాన్య భారతదేశానికి మారిన శాంటియాగో మార్టిన్.. అక్కడ ప్రభుత్వ లాటరీ స్కీమ్‌లతో బిజినెస్ మొదలుపెట్టాడు. కొన్నేళ్లకు భూటాన్, నేపాల్‌లోనూ తన బిజినెస్‌లను విస్తరించాడు. ఆ తర్వాత స్థిరాస్తి, నిర్మాణ, టెక్స్‌టైల్, ఆతిథ్య రంగాల్లోకి అడుగుపెట్టి.. ఫ్యూచర్ గేమింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభించాడు. ఈ సంస్థకు వరల్డ్ లాటరీ అసోసియేషన్‌లో సభ్యత్వం కూడా ఉండటం గమనార్హం. ఈ కంపెనీ ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినో వంటి వాటిని కూడా నిర్వహిస్తుంది. ఇక ఈ సంస్థ నుంచి వచ్చిన డబ్బుతో 2019-2024 మధ్య రూ.1300 కోట్ల ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసి.. వివిధ పార్టీలకు విరాళంగా ఇచ్చినట్లు ఇటీవల వెల్లడైంది. డీఎంకే, టీఎంసీ వంటి పార్టీలకు రూ.వందల కోట్ల విరాళాలను శాంటియాగో మార్టిన్ అందినట్లు తెలిసింది.

# ప్రాణాలు తీసిన పబ్జీ..

పబ్జీ గేమ్ ముగ్గురు పిల్లల ప్రాణాలు తీసింది. రైలు పట్టాలపై కూర్చొని.. చెవిలో హెడ్‌ఫోన్స్ పెట్టుకుని.. పక్కన ఏం జరుగుతుందో తెలియకుండా లోకాన్ని మరిచిపోయిన ఆ ముగ్గురు బాలురు.. క్షణాల్లోనే లోకాన్ని విడిచివెళ్లిపోయారు. పట్టాలపై పబ్జీ గేమ్ ఆడుతుండగా.. వేగంగా వచ్చిన రైలు వారిని ఢీకొట్టడంతో ముగ్గురూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటనా స్థలానికి చేరుకుని.. ఆ ముగ్గురు బాలుర ఆచూకీ గుర్తించి.. వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

పబ్జీ గేమ్. ఇది సరదాగా ఆడే ఆట అయినప్పటికీ.. ఈ పబ్జీ గేమ్‌కు బానిసైన వారి పరిస్థితి ఎలా ఉండేదో మనం ఇప్పటికే చాలా సంఘటనల్లో చూశాం.

పగలు, రాత్రి తేడా లేకుండా పబ్జీ గేమ్ ఆడుతూ.. అందులోనుంచి బయటికి రాలేక అదే ఉచ్చులో చిక్కుకున్న వారిని మనం చాలా మందిని చూశాం. అయితే తేజాగా ఇదే పబ్జీ గేమ్ ముగ్గురు బాలుర ప్రాణాలు తీసింది. చెవిలో ఇయర్ ఫోన్స్ పెట్టుకుని.. రైలు పట్టాలపై కూర్చొని పబ్జీ ఆడుతున్న ముగ్గురు బాలురను అటు వైపు పట్టాల పైనుంచి వచ్చిన రైలు ఢీకొనడంతో వారు స్పాట్‌లోనే మృతిచెందిన ఘటన బీహార్‌లో సంచలనంగా మారింది. ఈ ఘటనతో అప్రమత్తమైన పోలీసులు, రైల్వే సిబ్బంది.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పిలుపునిచ్చారు.

పాట్నాలోని పశ్చిమ చంపారన్ జిల్లాకు చెందిన ముగ్గురు బాలురు.. నార్కటియాగంజ్-ముజఫర్‌పూర్ రైల్వే మార్గంలో పట్టాలపై కూర్చున్నారు. అయితే వారు పబ్జీ ఆడుతుండగా అదే మార్గంలో వచ్చిన రైలు.. వారిని ఢీకొట్టుకుంటూ వెళ్లింది. దీంతో వారు ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. వారు ముగ్గురు చెవుల్లో ఇయర్‌ఫోన్స్ పెట్టుకొని ఉండడం వల్ల.. పట్టాలపై వస్తున్న రైలును వారు గమనించకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ రైలు ప్రమాదంలో చనిపోయిన వారిని ఫర్కాన్ ఆలం, సమీర్ ఆలం, హబీబుల్లా అన్సారీగా గుర్తించినట్లు తెలిపారు.

ఇక ఆ ముగ్గురు బాలుర మృతికి సంబంధించిన విషయాన్ని వారి కుటుంబాలకు సమాచారం అందించారు. వారి మృతదేహాల ను పోస్ట్‌మార్టం చేసేందుకు తరలించినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు. అయితే ఇటీవల కొందరు వ్యక్తులు.. ఇలా సురక్షితం కాని ప్రదేశాల్లో హెడ్‌సెట్ పెట్టుకుని.. పక్కన ఏం జరుగుతుందో పట్టించుకోకుండా ఉండడం వల్ల వారి ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలుగుతోందని పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు అలర్ట్‌గా ఉండాలని తల్లిదండ్రులు, అధికారులు తమ పిల్లలకు అవగాహన కల్పించాలని పోలీసులు సూచించారు.

# దుమ్మురేపిన వందేభారత్ స్లీపర్..

ప్రస్తుతం నడుస్తోన్న ఛైర్‌కార్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. రెండేళ్ల కిందట మోదీ ప్రభుత్వం వీటిని పట్టాలెక్కించింది. 100 శాతానికిపైగా ఆక్యుపెన్సీతో నడుస్తోన్న ఈ రైళ్లు.. గమ్యానికి తొందరగా చేరుస్తున్నాయి. దీంతో ఎక్కువ మంది ఇందులో ప్రయాణానికి మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం ఈ రైళ్లు 700 నుంచి 800 కిలోమీటర్ల దూరంలోని స్టేషన్ల మధ్య నడుస్తున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైలు రాబోతోంది.

కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన సెమీ-హైస్పీడ్ రైలు వందేభారత్ ఎక్స్‌ప్రెస్. ప్రస్తుతం ఛైర్‌కార్‌తోనే నడుస్తుండగా.. త్వరలోనే స్లీపర్ రైళ్లు పట్టాలెక్కనుంది. ఇందుకు సంబంధించిన ట్రయల్ రన్ కొనసాగుతోంది. వేగాన్ని క్రమక్రమంగా పెంచేందుకు చేపడుతోన్న పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగం అందుకుంది. ఈ మేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఓ వీడియోను ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. అందులో వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రైలు 180 కి.మీ. వేగంతో దూసుకెళ్లింది. అయితే, అంత వేగంలోనూ సీటు వద్ద ఉన్న ట్రేపై ఉంచిన గ్లాసులో చుక్క నీరు కూడా తొణకలేదు.

ప్రస్తుతం, ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సూచనల మేరకు రాజస్థాన్‌లోని కోటా డివిజన్‌లో ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. జనవరి 1న రైలును 130 కి.మీ. వేగంతో నడిపారు. ఆ తర్వాత దీన్ని క్రమంగా 140 కి.మీ., 150 కి.మీ., 160 కి.మీ.లు పెంచారు. తాజాగా గురువారం ఈ వేగం గంటకు 180 కిలోమీటర్లకు చేరుకుంది. కోటా నుంచి లబాన్ స్టేషన్ల మధ్య రైలు 180 కి.మీ. వేగంతో ప్రయాణించింది. ట్రయల్ రన్‌లో సాధారణ ప్రయాణికులతో



సమానంగా ఉండే బరువును రైల్లో ఉంచారు. విభిన్నమైన ట్రాక్ పరిస్థితుల్లో దీన్ని పరీక్షించారు. ఈ ట్రయల్స్ వచ్చే నెలలోనూ కొనసాగుతాయని రైల్వే అధికారులు వెల్లడించారు.

వాస్తవానికి డిసెంబరులోనే వందే భారత్ రైలు ట్రయల్ రన్ ప్రారంభమైంది. మధ్యప్రదేశ్‌లోని కజురహో నుంచి ఉత్తర్‌ప్రదేశ్ లోని మహోబా రైల్వే స్టేషన్ల మధ్య రెండు రోజుల పాటు స్లీపర్ రైలుకు ట్రయల్ రన్ నిర్వహించారు.

మొత్తం 16 బోగీలతో వందే భారత్ స్లీపర్ రైళ్లను నడపనున్నారు. ఇందులో 10 థర్డ్ ఏసీ, 4 సెకండ్ ఏసీ, ఒక ఫస్ట్ ఏసీ బోగీ ఉంటుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. సీటింగ్‌తో పాటు లగేజీ కోసం రెండు బోగీలు అదనంగా అందుబాటులో ఉంటాయి. మరో రెండు నెలల్లో స్లీపర్ రైళ్లను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్న రైల్వే శాఖ తొలి దశలో 10 రైళ్లను ప్రవేశపెట్టనుంది.

# కుంభమేళాకు వెళ్లేవారికి శుభవార్త..

ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 14 నుంచి ఫిబ్రవరి 28 వరకు 45 రోజుల పాటు జరగనున్న మహా కుంభమేళాకు యూపీ ప్రభుత్వం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు వెళ్లేవారి కోసం అదనంగా మరో 26 ప్రత్యేక రైలు సర్వీసులను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. ఈ రైళ్లు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, విజయవాడ, మచిలీపట్నం, కాకినాడ టౌన్‌బీ తెలంగాణలోని సికింద్రాబాద్, మౌలాలి జంక్షన్, వికారాబాద్ స్టేషన్ల నుంచి నడుస్తాయని తెలిపింది. జనవరి 14 నుంచి ఫిబ్రవరి 27 వరకు పలు తేదీల్లో ప్రత్యేక రైళ్లు ఆయా స్టేషన్ల నుంచి బయలుదేరుతాయని పేర్కొంది. జనవరి 14న రాత్రి 11 గంటలకు గుంటూరు-అజమ్‌గఢ్, జనవరి 16న రాత్రి 7.45 గంటలకు అజమ్‌గఢ్-విజయవాడ, ఫిబ్రవరి 5న రాత్రి 10 గంటలకు మచిలీపట్నం-అజమ్‌గఢ్, ఫిబ్రవరి 7న రాత్రి 7.45 గంటలకు అజమ్‌గఢ్-మచిలీపట్నం, ఫిబ్రవరి 15న సాయంత్రం 5.50 గంటలకు మౌలాలీ-గయ, ఫిబ్రవరి 17న రాత్రి 11.55 గంటలకు మౌలాలి-బనారస్, ఫిబ్రవరి 20న రాత్రి 8.10 గంటలకు కాకినాడ టౌన్-అజమ్‌గఢ్, ఫిబ్రవరి 22న రాత్రి 7.45 గంటలకు అజమ్‌గఢ్-విజయవాడ, ఫిబ్రవరి 19న రాత్రి 7.15 గంటలకు బనారస్-మౌలాలీ, ఫిబ్రవరి 18న మధ్యాహ్నం 3.45 గంటలకు వికారాబాద్-గయ, ఫిబ్రవరి 20న రాత్రి 7.45 గంటలకు గయ-వికారాబాద్, ఫిబ్రవరి 5న రాత్రి 7.20 గంటలకు విజయవాడ -గయ, ఫిబ్రవరి 7న రాత్రి 7.45 గంటలకు గయ-విజయవాడ, ఫిబ్రవరి 8న మధ్యాహ్నం 2.30 గంటలకు కాకినాడ టౌన్-గయ, ఫిబ్రవరి 10న మధ్యాహ్న ం 2.15 గంటలకు గయ-విజయవాడ, ఫిబ్రవరి 22 సాయంత్రం 4.45 గంటలకు కాచిగూడ-పట్నా, ఫిబ్రవరి 24న సాయంత్రం 5 గంటలకు పట్నా-కాచిగూడ, ఫిబ్రవరి 7న సాయంత్రం 5 గంటలకు సికింద్రాబాద్-పట్నా, ఫిబ్రవరి 9న మధ్యాహ్నం 3.30 గంటలకు పట్నా-సికింద్రాబాద్ నుంచి ఈ రైళ్లు బయలుదేరు తాయని తెలిపింది.

## రైతుబజారులో చౌకధరలు అమలయ్యేలా చర్యలు.....

విజయవాడ: రైతు బజార్లలో దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తే సహించేంది లేదని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే వినియోగదారులకు కూరగాయలు, నిత్యావసర సరుకులను అందుబాటులో ఉంచాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా అధికారులను ఆదేశించారు.
నగరంలోని కృష్ణలంక రైతుబజారును గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతు పండించిన పంటను నేరుగా వినియోగదారులకు రైతు బజార్ల ద్వారా అమ్మకాలు నిర్వహించి రైతులు, వినియోగదారులకు మేలు జరిగేలా రైతు బజార్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 15 రైతు బజార్లు ఉన్నాయని వీటిలో విజయవాడ నగరంలో తొమ్మిది, రూరల్ లో ఆరు ఉన్నాయన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నిర్ణయించిన ధరలకే రైతు బజార్లలో అమ్మకాలు నిర్వహించేలా ఎస్టేట్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ మార్కెట్లలో కంటే రైతుబజార్లలోనే తక్కువ ధరకు నాణ్యమైన కూరగాయలను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. రైతు బజార్లలో దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నోటీసు బోర్డులో నమోదు చేసిన ధరలకు వ్యాపారులు, పొదుపు గ్రూపు మహిళలు, రైతులు కూరగాయలు విక్రయిస్తున్నారో లేదోనని ఆమె పరిశీలించారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఎలక్ట్రానిక్ కాటాల ద్వారానే విక్రయాలు నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పరిసరాలను మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, అమ్మకందారులకు, వినియోగదారులకు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు.
రైతుబజార్లలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా అన్నారు.
పరిశీలనలో జాయింట్ కలెక్టర్ వెంట ఎస్టేట్ అధికారి సిహెచ్ జాన్ విక్టర్, రైతుబజార్ సిబ్బంది ఉన్నారు.

## ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో కొత్త లేపాక్షి షోరూమ్‌లు!

విజయవాడ:రాష్ట్రం లోపల, వెలుపల కొత్త షోరూమ్‌ల ఏర్పాటుతో వ్యాపారాన్ని విస్తరించడంతో పాటు ప్రముఖ పుణ్యక్షేత్రాల్లోనూ కొత్త లేపాక్షి షోరూమ్‌ల ఏర్పాటుపై దృష్టిసారిస్తున్నట్లు ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (లేపాక్షి) ఛైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. విజయవాడ గాంధీనగర్ లేపాక్షి బిల్డింగ్‌లో ఏపీహెచ్‌డీసీ లిమిటెడ్ 182వ డైరెక్టర్ల బోర్డు సమావేశం జరిగింది. డా. పసుపులేటి హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హస్తకళా ఉత్పత్తులకు పెద్దఎత్తున ప్రచారం కల్పించడంతో పాటు వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడక్ట్ (ఓడీఓపీ)లను ప్రోత్సహించడంపై కీలక చర్చ జరిగినట్లు లేపాక్షి వీసీ, ఎండీ ఎం.విశ్వ తెలిపారు. లేపాక్షి షోరూమ్‌ల ద్వారా అమ్మకాలను ఎప్పటికప్పుడు విశ్లేషించుకొని, హస్తకళాప్రియులకు నాణ్యమైన సేవలు అందిస్తూ కార్పొరేషన్ లాభాల బాటల్లో పయనించేలా వినూత్న కార్యాచరణ చేపట్టడంపైనా చర్చ జరిగినట్లు వెల్లడించారు. సోషల్ మీడియా ద్వారా లేపాక్షి బ్రాండ్‌కు విస్తృత ప్రచారం నిర్వహించడం, హోర్డింగ్‌ల ఏర్పాటు వంటి అంశాలపైనా చర్చించడం జరిగిందని.. రాష్ట్ర ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా అందరి సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని సమష్టి కృషితో లేపాక్షిని ఉన్నతంగా నిలిపేందుకు కృషిచేయడం జరుగుతుందని విశ్వ పేర్కొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టండి..

**చట్టాలను సమర్థవంతంగా అమలు చేయండి..**

**బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దండి..**

**బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించి బాల్యానికి భరోసా కల్పిందాం..**

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



విజయవాడ:బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టి బాలకార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై గురువారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమిటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు రూపొందించిన చట్టాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 18 సంవత్సరాలలోపు బాలలతో పనిచేయించే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని, గుర్తించిన బాలలను బడిలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక బృందాల దాడులతో బాల కార్మిక వ్యవస్థ నుంచి విముక్తి పొందిన చిన్నారులకు మంచి భవిష్యత్తును కల్పించేందుకు విద్యావకాశాలు కల్పించాలని, అదే విధంగా నైపుణ్య కోర్సుల ద్వారా మంచి కెరీర్‌ను అందించేందుకు సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు దాడులను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దాడులలో గుర్తించిన బాల కార్మికులకు వృత్తి విద్యాకోర్సులు, వొకేషనల్ కోర్సులలో చేర్పించి వారికి ఆసరా కల్పించాలన్నారు. పి4లో వారి తల్లిదండ్రుల బంగారు కుటుంబాలకు యజమానులు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాసవి మహిళా మండలి స్వచ్ఛంద సంస్థలో నైపుణ్య శిక్షణ, వొకేషనల్ ఇంటర్‌మీడియట్ కోర్సులలో ఉచిత విద్యను అందించి శిక్షణ అందించాలని సూచించారు. ఈనెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఫ్యాన్ ఇండియా చైల్డ్ లేబర్ స్పెషల్ డ్రైవ్‌లో గుర్తించిన 13 మంది అడల్ట్ అండ్ లేబర్‌కు కనీస వేతనాలు చెల్లింపుతో పాటు బాలకార్మిక వ్యతిరేక చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలలు మరియు కౌమారదశ కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) 1986 చట్టాన్ని పటిష్టంగా జిల్లాలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్, మహిళా శిశు సంక్షేమం, రెవెన్యూ, చైల్డ్‌లైన్, స్వచ్ఛంద సంస్థల సభ్యుల కమిటీ బాలకార్మికులను గుర్తించాలన్నారు. కౌమార దశలో గుర్తించిన బాలకార్మికులకు ఆసక్తి గల చేతి వృత్తిలో శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటే భవిష్యత్‌లో జీవనోపాధి కల్పించినవారవుతామన్నారు. బాల కార్మిక చట్టాలపై ప్రజలలో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించిననాడే బాల కార్మిక వ్యవస్థను సమూలంగా రూపు మాపగలుగుతామన్నారు.
అధికారులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రజలను చైతన్యవంతులను చేసి జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీ నరసింహం, డిప్యూటి కమీషనర్ ఆఫ్ లేబర్ సిహెచ్ ఆషారాణి, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టర్స్ డి. రామచంద్రరావు, డిప్యూటి డియంఅండ్ హెచ్‌వో డా. జె. ఇందుమతి, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేట్ జి. మహేశ్వరరావు, వాసవ్య మహిళ మండలి అధ్యక్షురాలు డా. బి. కీర్తి, ఫారం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో-ఆర్డినేటర్ అరవరమేష్, దిశ స్టేషన్‌ఆఫీసర్ కె. వాసవి,
కమిటీ సభ్యులు ఉన్నారు.

# పాన్ మసాలా ప్రకటనలు నిషేధించాలి

**స్టార్ హీరోలు ప్రకటనలకు దూరంగా ఉండాలి**

**సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ**



గుంటూరు: పాన్ మసాలా ప్రకటనలను ఎందుకు నిషేధించరని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ప్రశ్నించారు. ఈ ప్రకటనల్లో స్టార్ హీరోలు పాల్గొనడం దారుణమని అన్నారు.
పాన్ మసాలా కొనమని స్టార్ హీరోలు, హీరోయిన్స్ ప్రచారం కల్పించడం బాధాకరమన్న ఆయన.. పాన్ మసాలా తయారీ కేంద్రాలను గుర్తించి సీజ్ చేయాలని సూచించారు.. గుంటూరులో ఆయన మాట్లాడుతూ.. సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు మాదకద్రవ్యాల నియంత్రణ కోసం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు.. రాష్ట్రంలో గంజాయి సాగును గుర్తించి వాటి మూలాలను నిర్మూలించాల న్నారు.. పాన్ మసాలాతోపాటు 10 రూపాయలు అదనంగా ఇస్తే కిందనుండి మరో చిన్న ప్యాకెట్ తీసి బై వన్ గెట్ వన్ లాగా ఇస్తున్నారు. చిన్న ప్యాకెట్లు వలన చాలా ప్రమాదం ఉంది. క్యాన్సర్ బారిన పడే ప్రమాదం లేకపోలేదని హెచ్చరించారు.. కేంద్రం చంద్రబాబు చేతుల్లో ఉంది కాబట్టి గుట్కా, పాన్ మసాలా తయారీ, ఉత్పత్తి కేంద్రాలను కట్టడి చేయాలని సూచించారు సీపీఐ నారాయణ.. చిన్న చిన్న షాపులను, వ్యక్తులను పట్టుకుంటూ వీధిలో నాటకాలు వేస్తే ఉపయోగం ఉండదన్నారు.. ఇక, గతంలో అమరావతి రాజధాని కోసం 30 వేల ఎకరాలను తీసుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పరిపాలనలో అమరావతి రాజధాని అభివృద్ధి కుంటుపడింది.. మరల చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత అమరావతి రాజధానికి పునర్జన్మ వచ్చిందన్నారు.. కేంద్ర ప్రభుత్వం సహకారంతో చంద్రబాబు ఏడాదిగా పరిపాలన చేస్తున్నారు.. అమరావతి రాజధాని నిర్మాణం కోసం మరో 40 వేల ఎకరాలు కావాలని చంద్రబాబు మాట్లాడడం బాధాకరం.. రైతులు మరలా భూములు ఇచ్చేందుకు ఆసక్తిగా లేరన్నారు.. గతంలో ఇచ్చిన భూములకు సంబంధించి నిర్మాణాలు చేపట్టి, డెవలప్మెంట్ చూపిస్తే రైతులు ఆసక్తిగా మరో 40 వేల ఎకరాలు ఇచ్చేందుకు ముందుకు వస్తారని పేర్కొన్నారు.. పంటలు పండే భూములను ఈ విధంగా చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థలో ఆహార సమస్యలు వస్తాయి.. సూపర్ సిక్స్ హామీలలో తల్లికి వందనం ఒక్క పథకం అమలు చేశారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అలివి కానీ హామీలు ఇచ్చారన్నారు.. గత ఐదేళ్లలో వైసీపీ చేసిన విధ్వంసం నుండి కోలుకోవడానికి సమయం పడుతుంది.. కూటమి ఏడాది పాలనలోనే అన్ని చేయమని మేము అడగడం లేదు.. అమరావతి రాజధానిలో విమానాశ్రయం రావాలన్నారు నారాయణ.. గన్నవరం విమానాశ్రయం చాలా చిన్నది ఇప్పటికే సరిపోవడం లేదు.. చంద్రబాబు చేస్తున్న హడావుడికి అమరావతి
రాజధాని ప్రాంత ప్రజలకు నమ్మకం కలగడం లేదు.. పోలవరం ప్రాజెక్టు అంచనాలను మార్చేశారు. జగన్ తప్పిదాలు వలనే పోలవరం ప్రాజెక్టు అంచనాలు మారాయని చెప్తున్నారు.. జగన్
తప్పులు చేశారు కాబట్టే ప్రజలు 11 సీట్లు ఇచ్చారన్నారు. ఇక, సముద్రంలోకి వెళ్లే నీటిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సమన్వయంగా వాడుకోవాలని సూచించారు.. బీజేపీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంది.. 2029లోగా కులగనన జనగణన జరిగి తీరాలన్నారు.. త్వరలో జరిగే సీపీఐ జాతీయ మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు ఆందోళన కార్యచరణ రూపొందిస్తాం అన్నారు.

# ఆదివాసీల హక్కుల బాధ్యత మంత్రి సీతక్కదే

**అణచివేత నుంచి వారిని కాపాడాలి**

**మావోయిస్ట్ అధికార ప్రతినిధి జగన్ ప్రకటన**



ములుగు: ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ గురువారం ఒక లేఖలో పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో ఫారెస్టు అధికారులు, పోలీసులు ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తరతరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న ప్రజలను అరెస్టులు, కేసుల బెదిరింపులతో గూడేలను ఖాళీ చేయించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆదివాసీ బిడ్డ, మాజీ నక్సలైట్‌గా ప్రాచుర్యంలో ఉన్న సీతక్క సొంత నియోజకవర్గంలో ఈ విధంగా జరగడం సిగ్గుచేటు, అవమానకరమని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న ధనసరి అనసూయ ఎందుకు ఆదివాసీల గురించి మాట్లాడడం లేదనేది అందరూ మాట్లాడుకుంటున్నారని తెలిపారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌పై, 1996లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన పీసా చట్టంపై, 2006లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఎఫ్ఆర్‌వో, 1/70 చట్టాన్ని సీతక్క మరిచిపోయిందా.. అని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ ఆదివాసీలు, భారత రాజ్యాంగం గురించి పదే పదే మాట్లాడుతున్నది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అర్థం కావడం లేదా అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, బుద్ధిజీవులు కొన్ని వేల సంవత్సరాలుగా ఈ దేశ సందపను కాపాడుతున్న ఈ దేశ మూలవాసులైన ఆదివాసీలను కాపాడుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఆదివాసీలు అడుగుతున్నది భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు, నిర్ణయాధికారంతో అభివృద్ధిని కోరుకుంటున్నారని, అందరూ వారి హక్కుల అమలు కోసం అండగా ఉండాలని జగన్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# మరోమూడేళ్లు సిఎం రేవంత్ రెడ్డే

**ఆ తరవాత ఛాన్స్ కోసం నేను ప్రయత్నిస్తా**

**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**



**హైదరాబాద్:** మరోమూడేళ్లు రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడుతానని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బీఆర్ఎస్‌లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒకరిని మరొకరు విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకి ఎందుకు ఈ పంచాయితీ అని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పైసలు పెట్టడానికి కవితకి ఇన్ని వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

# తేజేశ్వర్ హత్యలో సంచలన విషయాలు



గద్వాల:భార్య కామదాహానికి బలైన తేజేశ్వర్ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. తేజేశ్వర్ కదలికల కోసం బైకుకు జిపిఎస్ అమర్చినట్లుగా గుర్తించారు. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్‌ను ఆయన భార్య ఐశ్వర్య హత్య చేయించినట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం గద్వాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన కీలక విషయా లను ఆయన వెల్లడించారు. వివాహమైన నెలకే ప్రియుడు, బ్యాంక్ మేనేజర్ తిరుమల్‌రావుతో కలిసి ఐశ్వర్య కుట్ర చేసినట్లు తెలిపారు. సుపారీ గ్యాంగ్ సాయంతో భర్తను చంపించినట్లు వివరించారు. 'ఈనెల 17న తేజేశ్వర్ అదృశ్యమయ్యాడు. ఈనెల 21న గాలేరు- నగరి కాల్వలో ఆయన మృతదేహం లభ్యమైంది. గతేడాది డిసెంబర్‌లో ఐశ్వర్య-తేజేశ్వర్‌కు నిశ్చితార్థం జరిగింది. అప్పటి నుంచే తేజేశ్వర్‌ను హతమార్చేందుకు తిరుమల్‌రావు, ఐశ్వర్య కుట్ర చేశారు. ఈ హత్యకు తిరుమల్‌రావు సుపారీ ఇచ్చారు. బ్యాంకులో రుణం కోసం తన వద్దకు వచ్చిన నగేశ్‌తో ఒప్పందం చేసుకున్నాడు. తేజేశ్వర్ కదలికలు తెలుసుకునేందుకు అతడి బైక్‌కు జీపీఎస్ అమర్చారు. పొలం గురించి మాట్లాడదామని నిందితులు తేజేశ్వర్‌ను కారులో తీసుకెళ్లి వేటకొడవళ్లతో హతమార్చారు. మృతదేహాన్ని గాలేరు-నగరి కాలువలో పడేశారు. నిందితులు ఇటీవల మేఘాల యలో జరిగిన హనీమూన్ మర్డర్ కేసు గురించి చర్చిం చుకున్నారు. ఆ తరహాలో దొరక్కూడదని మాట్లాడు కున్నారు. ఐశ్వర్యను రెండో పెళ్లి చేసుకోవాలని తిరుమల్‌రావు ప్రణాళిక రచించాడు. హత్య తర్వాత తిరుమల్‌రావు, ఐశ్వర్య లద్దాఖ్ వెళ్లాలని నిర్ణయిం చుకున్నారు. ఐశ్వర్య తల్లితో తిరుమల్‌రావుకు వివాహేతర సంబంధం ఉంది. ఈ కేసులో ఇప్పటి వరకు 8 మంది నిందితులను అరెస్ట్ చేశామ ఎస్పీ తెలిపారు.

**కదలికలు కనిపెట్టేందుకు బైకుకు జిపిఎస్ అమరిక**

**వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నడానే హత్య**

**వివరాలు వెల్లడించిన గద్వాల ఎస్పీ**

# తెలంగాణ ఉద్యోగులలకు శుభవార్త

**రూ.180.38 కోట్ల మెడికల్ రియంబర్స్‌మెంట్ విడుదల**

**దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట**

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌గా ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసింది. మొత్తంగా రూ.180.38 కోట్ల బిల్లులు విడుదల చేయడం ద్వారా దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊపిరి పీల్చుకునే అవకాశం లభించింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలు కొనసాగుతుండగానే, ఉద్యోగుల ఆరోగ్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను ప్రాధాన్యతతో పరిష్కరించారు. 2023 మార్చి 4 నుండి 2025 జూన్ 20 వరకు పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను సమగ్రంగా పరిశీలించి ఈ మొత్తాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాలు, పింఛన్ హక్కుదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించాయి. ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్య ప్రతిబింబించిందని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం మారిన సందర్భాల్లో ఈ విధంగా వెంటనే స్పందించిన ఉదాహరణలు తక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సానుకూల చర్యలు కూడా ఆశించదగిన వాతావరణం ఏర్పడిందని ఉద్యోగులు, పింఛనర్లు తెలిపారు. బోనాలు పండగ ప్రారంభమైన వేళ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రూ.180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. దీంతో 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించనుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులనూ క్లియర్ చేసినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ భారీఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులకూ ప్రాధాన్యత ఇస్తూ ఈ బకాయి నిధులు విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క సోదాహరణగా విపులీకరించారు. కాగా, పెండింగ్ బకాయిలు విడుదల చేయడంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు స్పందించారు. బోనాల వేళ శుభవార్త చెప్పారంటూ వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రంలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఏడాది కాలంలో వీటిని పూర్తి చేసి ప్రారంభించే విధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఫేజ్ టూ కింద మరో నాలుగు ఫిషింగ్ హార్బర్లలో కూడా నిర్మాణ పనులు చేపడతామని వివరించారు. 950 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ప్రతి 50 కిలోమీటర్లకు షిప్పింగ్ బోట్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. గురువారం ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ అథారిటీ ఆధ్వర్యంలో స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ జెడ్. శివప్రసాద్, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం పనులు 78శాతం పూర్తయ్యాయని.. ఈ ఏడాదిలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రకటించారు. రూ.595 కోట్లతో విజయవాడ విమానాశ్రయాన్ని కూడా అన్ని స్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. త్వరలోనే నూతన నిర్మాణాలను, నూతన భవనాలను ప్రారంభిస్తామని వెల్లడించారు. విజయవాడ, కడప, తిరుపతి, కుప్పం విమానాశ్రయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. భూసేకరణ ఇతర సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించామని అన్నారు. అమరావతిలో అతిపెద్ద విమానాశ్రయం నిర్మాణానికి అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. మూడేళ్లలో ఈ నిర్మాణాన్ని పూర్తి చేయాలని భావిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సాయంతో ఏపీ ÷బైర్ నెట్‌ని పూర్తిగా పునరుద్ధరిస్తామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్ట్‌లను ఈ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని స్పష్టం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చేశారు.

# ఇంట్లోనే ఉగ్గు తయారు చేయండిలా..







మార్కెట్లో పిల్లల కోసం ఎన్నో రకాల ఉగ్గు ఉన్నాయి. ఇవి చాలా టేస్టీగా ఉంటాయి. కారణం ఇందులో ఎక్కువ శాతం చక్కెర ఉంటుంది. అయితే, పిల్లలకి వీటిని తినిపించడం వల్ల చిన్న తనం నుంచే వారికి మనకి తెలియకుండానే చక్కెర తినిపించినవారవుతాం. దీనిలో పోషకాల సంగతి పక్కన పెడితే ఈ ఉగ్గు కారణంగా ఎన్నో సమస్యలు వస్తాయి. అలా కాకుండా మనమే ఇంట్లోనే ఉగ్గుని తయారు చేయొచ్చు. ఎలానో తెలుసుకోండి.

మార్కెట్లో దొరికే ఉగ్గు.. ముందుగా చెప్పుకున్నట్లుగా మార్కెట్లో దొరికే ఉగ్గులో చాలా వరకూ పంచదార ఉంటుంది. దీంతో పిల్లలకి అధిక బరువు, మలబద్ధకం, దంతాల సమస్యలతో పాటు ఇతర సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, మీరే చక్కగా ఉగ్గు తయారు చేయొచ్చు. అదెలాగో తెలుసుకోండి.

కావాల్సిన పదార్థాలు.. ముందుగా ఓ కప్పు మిక్స్ గ్రెయిన్స్ తీసుకోండి. ఇందులో గోధుమలు, బియ్యం, బార్లీ, రాగులు ఉండేలా చూసుకోండి. వీటితో పాటు పప్పులు.. అందులో పొట్టుతో ఉండేలా చూసుకోండి. పెసలు, మినపప్పు, ఎర కందిపప్పు అన్నీ పొట్టుతో కలిపి అరకప్పు తీసుకోండి. వీలైతే వీటిని స్ప్రౌట్స్‌లా చేసి తీసుకుంటే మరీ మంచిది.

తయారీ విధానం.. ముందుగా ఈ పదార్థాలన్నీ కలిపి డ్రై రోస్ట్ చేయాలి. మెత్తని పిండిలా చేయాలి. ఈ పిండిని మొత్తం గాలి చొరబడని కంటెయినర్‌లో వేసి స్టోర్ చేయండి. ఇప్పుడు ఉగ్గు చేయాలనుకున్నప్పుడు ఓ గిన్నె తీసుకుని అందులో కొద్దిగా నెయ్యి వేసి పిండి వేసి రోస్ట్ చేయాలి. అందులోనే ఓ స్పూన్ పల్లీల పొడి, నువ్వుల పొడి వేసి నీరు పోసి ఉడికించాలి. మీకు ఇష్టమనుకుంటే అందులోనే పండ్లు కూడా వేయొచ్చు. అంతే చక్కని ఉగ్గు రెడీ.

పప్పులతో ప్రయోజనాలు.. పప్పులు అనే శక్తికి మారుపేరు అని చెప్పొచ్చు. పిల్లలు తల్లిపాలు మానేసి నప్పుడు పిల్లలకి కావాల్సిన శక్తి ఈ పప్పులు అందిస్తాయి. కారణం ఇందులో ప్రోటీన్స్, ఐరన్, విట మిన్స్, ఖనిజాలు, బయోయాక్టివ్ పదార్థాలు ఉండడమే.

తృణధాన్యాల ప్రయోజనాలు.. ఇక హెూల్ గ్రెయిన్స్‌లో ఫైబర్, బి విటమిన్స్, జింక్, మెగ్నీషియం, మాంగనీస్‌లు ఉంటాయి. ఫైబర్ పిల్లల జీర్ణ వ్యవస్థని మెరుగ్గా చేస్తుంది. జింక్, మెగ్నీషియంలు ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి. మాంగనీస్ పెరుగుదల, బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి హెల్ప్ చేస్తాయి.

# 5 లక్షణాలు ఉంటే కిడ్నీ ప్రాబ్లమ్స్ ఉన్నట్లేనట..









మన బాడీలో కిడ్నీలు చాలా కీ రోల్ పోషిస్తాయి. వీటిని జాగ్రత్తగా కాపాడుకోవడం చాలా ముఖ్యం. అయితే, కొన్ని చిన్న చిన్న లక్షణాలను మనం అస్సలు పట్టించుకోం. కానీ, అలాంటివే పెద్ద సమస్యలుగా మారతాయి. ఈ నేపథ్యంలోనే కిడ్నీ సమస్యల్ని మనం ముందుగా కాకుండా చాలా ఆలస్యంగా తెలుసుకుంటాం. ఈ కారణంగా చిన్న ప్రాబ్లమ్ కాస్తా డయాలసిస్, కిడ్నీ ఫెయిల్యూర్ వరకూ వెళ్తుంది.

కిడ్నీల ఆరోగ్యం.. మన బాడీలో కిడ్నీలు ఎన్నో పనులు నిర్వహిస్తుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేసి బాడీలోని ఇతర ద్రవాలు, ఎలక్ట్రోలైట్స్‌ని బ్యాలెన్స్ చేయడానికి ద్రవ వ్యర్థాలను తొలగించడానికి హెల్ప్ చేస్తాయి. అలాంటి కిడ్నీలను జాగ్రత్తగా చూసుకోవాలి. కిడ్నీ సమస్యలు ఉంటే కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గుర్తించడం చాలా ముఖ్యం. అలాంటి లక్షణాలు ఏంటో తెలుసుకోండి.

ఆకలి లేకపోవడం.. కిడ్నీ సమస్యలు ఉన్నప్పుడు, అవి సరిగ్గా పనిచేయనప్పుడు ఆకలి సరిగా ఉండదు. ఇది చాలా అధ్యయనాలు వెల్లడించాయి. కిడ్నీ సమస్యలు ఉన్నప్పుడు ఆకలిగా అనిపించదు. కాబట్టి, ఈ లక్షణాన్ని నిర్లక్ష్యం చేయొద్దు.

చర్మంపై దురద.. చర్మంపై దురద అనేది అనేక కారణాల వల్ల వస్తుంది. అయితే, కిడ్నీ సమస్యలు ఉన్నవారికి కూడా ఈ సమస్య ఉంటుంది. దీనిని కూడా గమనించాలి.

నిద్రలేమి.. మనకి హాయిగా నిద్ర పడుతుంటే శరీరంలో ఎలాంటి సమస్యలు లేనట్టే. కిడ్నీ సమస్యలు ఉంటే రాత్రి పూట సరిగ్గా నిద్రపట్టదు. మెలకువ వస్తుంటుంది. పగటి పూట ఎక్కువగా నిద్ర వస్తుంటుంది. కిడ్నీ సమస్యలు ఉంటే బాడీ పెయిన్స్, చిన్న పనికే అలసట వస్తుంటుంది. ఈ సమస్యలకి రెస్ట్ తీసుకుంటే సరిపోతుంది. బాడీ ఎప్పుడు అలసిపోతుంటే దానికి కిడ్నీ సమస్యలు కూడా ఓ కారణమవ్వొచ్చు.

మూత్రంలో మార్పు.. మూత్రంలో వచ్చే మార్పులని కూడా కిడ్నీ సమస్యల్ని గుర్తించొచ్చు. మూత్రం రంగులో మార్పు, వాసన చూసి కిడ్నీ సమస్యల్ని గుర్తించొచ్చు. ఇంతకు ముందు ఉన్నట్లుగా కాకుండా ముదురు రంగులో కాస్తా వాసన వస్తుంటే కిడ్నీల్లో ఏదో సమస్య ప్రారంభమైందని గుర్తించొచ్చు.

వీటిని గమనించండి.. అయితే, ఈ లక్షణాలన్నీ వేర్వేరు సమస్యల కారణంగా కూడా ఉండొచ్చు. కానీ, మీకు ఇలాంటి లక్షణాలన్నీ గమనిస్తే ముందుగా డాక్టర్స్‌ని సంప్రదిస్తే వారు మిమ్మల్ని పరీక్షించి ఏ సమస్య ఉందో క్లియర్‌గా చెప్పి సమస్య ముదరకుండా ఉంటుంది. కాబట్టి ముందుగానే డాక్టర్స్‌ని సంప్రదించండి.

# నిద్రపోతూ కూడా.. బరువు తగ్గొచ్చు..!






వ్యాయామం చేసి చెమటి చిందించి, కఠినమైన డైట్ ఫాలో అవుతూ, కేలరీలు తక్కువగా తీసుకుంటే మాత్రమే బరువు తగ్గుతామని చాలా మంది అనుకుంటూ ఉంటారు. అయితే, ప్రశాంతంగా నిద్రపోతూ కూడా బరువు తగ్గొచ్చని నిపుణులు అంటున్నారు. వెయిట్ లాస్ అవ్వడానికి హెల్తీ లైఫ్ స్టైల్, వ్యాయామం వంటి పద్ధతులు సహాయపడినప్పటికీ... శరీరంలోని అదనపు కొవ్వు కరిగించడానికి నిద్ర కూడా తోడ్పడుతుందని నిపుణులు అధ్యయనాలు సూచిస్తున్నారు. సాల్క్ ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం ఇది స్పష్టమైంది. ఈ అధ్యయనంలో శాస్త్రవేత్తలు.. రోజుకు 14 గంటలు మేల్కొనే వ్యక్తులను 11 గంటలు మాత్రమే నిద్రపోవాలని సలహా ఇచ్చారు. 16 వారాల తర్వాత, వీ బరువులో 4 శాతం తగ్గినట్లు గుర్తించారు.

రాత్రిపూట.. తిండికి బాయ్ చెప్పొచ్చు.. మీరు పనిలో పడి, ఫ్రెండ్స్‌తో మాట్లాడుతూ అర్ధరాత్రి వరకూ మెలకువగా ఉంటున్నారా..? ఈ అలవాటు మీ సిర్కాడియన్ రిథమ్ లేదా శరీర - గడియారానికి భంగం కలిగిస్తుంది. ఇది, మన ఆకలి పెంచే గ్రెలిన్ హార్మోన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం జరిపిన ఒక అధ్యయనంలో ఇది తేలింది. ఉదయం 4 గంటల నుంచి 8 గంటల వరకూ నిద్రపోయే వారు రాత్రి 11 నుండి ఉదయం 8 గంటల వరకు నిద్రపోయే సబ్జెక్ట్స్ కంటే 550 కేలరీలు ఎక్కువగా తీసుకుంటున్నట్లు గుర్తించారు.

నిద్రపోతున్నప్పుడు క్యాలరీలు బర్న్ అవుతాయి.. మన నిద్రలోనూ శరీరం శక్తిని ఖర్చు చేస్తుంది, కేలరీలను బర్న్ చేస్తుంది. నిద్రలో, ఒక వ్యక్తి గంటకు 65 కేలరీలు బర్న్ చేస్తాడు. అంటే 8 గంటల నిద్రలో 500కి పైగా కేలరీలు బర్న్ అవుతాయి. మీరు ఆ సమయాన్ని టీవీ చూస్తూ గడిపినట్లయితే, మీరు దాదాపు అదే మొత్తంలో కేలరీలు బర్న్ అవుతాయి. కానీ అలసిపోయిన్లు, శక్తి తగ్గినట్లు అనిపిస్తూ ఉంటుంది. చికాగో విశ్వవిద్యాలయం అధ్యయనం ప్రకారం, ప్రజలు బాగా విశ్రాంతి తీసుకుంటే కొవ్వు తగ్గుతుంది. బాగా షాప్ చేస్తారు, తక్కువ తింటారు.. ఒబేసిటీ అనే మ్యాగజైన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, షాపింగ్‌కు వెళ్లినప్పుడు.. తక్కువ సేపు నిద్రపోయిన వారు.. ఎక్కువసేపు నిద్రపోయిన వారి కంటే.. 1300 ఎక్స్‌ట్రా కేలరీ ఫుడ్స్ కొన్నట్లు గుర్తించింది. ఇదొక్కటే కాదు, బాగా విశ్రాంతి తీసుకునే వ్యక్తులు తక్కువ నిద్రపోయే సబ్జెక్టుల కంటే కనీసం 35 కేలరీలు తక్కువగా ఉండే చిన్న పోర్షన్ పరిమాణాలను తినాలని ఎంచుకున్నారని మరొక ఆసక్తికరమైన పరిశోధన సూచించింది.

ఒత్తిడి తగ్గుతుంది.. ప్రశాంతమైన నిద్ర.. నిద్ర మీ వెంట్రోమీడియల్ ప్రిఫ్రంటల్ కార్టెక్స్‌ను నియంత్రించడానికి సహాయపడుతుంది. ఇది మీ ఒత్తిడి తగ్గించడానికి, మెదడు పనితీరు మెరుగుపరచడానికి సహాయపడుతుంది. హార్వర్డ్ మెడికల్ స్కూల్ నేతృత్వంలోని పరిశోధన ప్రకారం, నిద్ర లేమి ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్‌ను ప్రేరేపిస్తుంది, ఇది నేరుగా మన కొవ్వు నిల్వను పెంచుతుంది, ఇది అధిక బరువుకు కారణం అవుతుంది.

# పిండికి పురుగు పట్టకుండా ఉండాలంటే ఇలా చేయండి..









మనలో చాలా మంది పిండి తీసుకొచ్చి పెడతారు. అయితే, ఆ పిండికి పురుగు పట్టకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి. గోధుమపిండి, శనగ పిండి, జొన్న పిండి ఇలా చాలా పిండి పదార్థాలను మనం వంటలకి వాడతాం. ఇలా పిండి తీసుకొచ్చినప్పుడు కొన్ని రోజులకి అందులో పురుగులు పడుతుంటాయి. వాటిని అలానే వాడలేం. అందుకే, వాటిని వండే ముందు ప్రతి సారి శుభ్రం చేసి వాడుకోవాలి. అలా కాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

జల్లెడ పట్టాలి..ముందుగా పిండిని వాడేటప్పుడు కచ్చితంగా జల్లెడ పట్టాలి. చిన్న సైజ్ ఉన్న జల్లెడతో జల్లించాలి. అప్పుడే అందులో ఉన్న కీటకాలు అన్ని పోతాయి. కాబట్టి, కచ్చితంగా జల్లెడ పెట్టాలి.

ఎండలో పెట్టడం.. మీరు ఈ పిండి పదార్థాలను ఎండలో పెట్టాలి. అప్పుడే అందులోనే చాలా పురుగులు బయటికొచ్చేస్తాయి. అయితే, వీటిని బయట పెట్టినప్పుడు ఎలాంటి క్రిములు రాకుండా చూసుకోవాలి.

ఫ్రిజ్‌లో.. మనం వాడే పిండిని ఎంత కావాలో తీసుకుని మిగతా పిండిని గాలి చొరబడని బ్యాగ్స్, డబ్బాల్లో పెట్టి ఫ్రీజర్‌లో పెట్టండి. దీని వల్ల అందులోకి పురుగు పట్టకుండా ఉంటాయి. అందులో పురుగులు ఉన్నా చనిపోతాయి. దీనిని జల్లెడ పడితే ఆ పురుగులు బయటికొచ్చేస్తాయి. పిండిని ఎప్పుడు గాలి చొరబడని డబ్బాలో పెట్టి స్టోర్ చేయాలి. అందులో బిర్యానీ ఆకులు, లవంగాలు పెట్టి స్టోర్ పెట్టొచ్చు.అదే విధంగా, ఎప్పటికప్పుడు అందులో వంట గదిలోని షెల్ఫ్‌లను క్లీన్ చేయండి.ఆఫర్‌లో వస్తుంది కదా అని ఎక్కువగా కొనకుండా తక్కువగా కొని వాడండి. ఎక్కువ రోజులు వాడకపోతే ఫ్రిజ్‌లో స్టోర్ చేయండి.

# బరువు తగ్గడానికి ఏది మంచిది..








వాకింగ్, యోగా.. బరువు తగ్గడానికి ఏది మంచిది.. వర్కౌట్ చేయడం ఇష్టం లేని వారు ఈజీగా చేసే వర్కౌట్స్‌లో వాకింగ్, యోగా కూడా ఉన్నాయి. వీటి వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అయితే, ఈ రెండింటిలో బరువు తగ్గడానికి ఏది హెల్ప్ చేస్తాయో వారి ప్రాధాన్యతలు, ఫిట్‌నెస్ స్థాయిలు, మొత్తం గోల్స్‌తో సహా వివిధ అంశాలపై ఆధారపడి ఉంటాయి.

వాకింగ్.. వాకింగ్ అనేది చాలా ఈజీగా చేసే వర్కౌట్. ఇది హృదయ స్పందన రేటుని పెంచే మంచి ఏరోబిక్ వర్కౌట్, దీని వల్ల కొవ్వు కరుగుతుంది. బరువు తగ్గడానికి ఇది హెల్ప్ చేస్తుంది. బరువు తగ్గేందుకు బ్రిస్క్ వాకింగ్ ఎఫెక్టివ్‌గా ఉంటుంది. ఇది అన్ని వయసుల వారికి చాలా మంచిది. ఆరుబయట నడిస్తే రీఫ్రెషింగ్‌గా ఉంటుంది. మానసికంగా చాలా మంచిది. ఒత్తిడి తగ్గుతుంది. దీంతో బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది.


యోగాతో బెనిఫిట్స్... బరువు తగ్గడంలో యోగా హెల్ప్ చేస్తుంది. అనేక భంగిమలు, శ్వాస పద్ధతులు సంపూర్ణంగా హెల్ప్ చేస్తాయి. ఇది బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఒత్తిడిని తగ్గిస్తాయి. మంచి ఆసనాలు బలాన్ని పెంచి హృదయ స్పందన రేటుని పెంచుతాయి. కేలరీలను బర్న్ చేస్తాయి. బరువు తగ్గుతుంది.

ఏది ఎక్కువ కేలరీలను బర్న్ చేస్తుంది. కేలరీలను బర్న్ చేసే యోగా ఎక్కువ కేలరీలని బర్న్ చేస్తుంది. ఫిట్‌నెస్‌కి యోగా హెల్ప్ చేస్తుంది. దీని వల్ల బలం, ఫ్లెక్సిబిలిటీ, బ్యాలెన్స్‌ని పెంచుతుంది. బరువు తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి.

కండర ద్రవ్యరాశి పెరిగేకొద్దీ, శరీర జీవక్రియ పెరుగుతుంది. ఇది విశ్రాంతి సమయంలో కూడా క్యాలరీలు బర్న్ చేస్తాయి. వివిధ పోశ్చర్‌లలో కండరాల ఎంగేజ్ అయి బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తాయి.

ఎక్కువగా ఏం పనిచేస్తుంది.. అయితే, లాంగ్ రన్‌లో వాకింగ్ రోజువారీ ఫిట్‌నెస్ జర్నీలో హెల్ప్ చేస్తుంది. అయితే, యోగా ఆసనాలు, ధ్యానం మనస్సు, శరీరం సరిగ్గా స్పందిచేలా చేస్తుంది. ఎక్కువ రోజులు యోగా చేస్తే చాలా లాభాలు ఉంటాయి. ఈ రెండూ కూడా బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తాయి. మన శరీరానికి ఏది మంచిదో తెలుసుకుని ఆచరించడం వల్ల బెనిఫిట్స్ ఉంటాయి.

# ఎన్టీఆర్, హృతిక్ కాంబో వార్-2 కౌంట్ డౌన్ స్టార్ట్




హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2' అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. కియారా అద్వాణీ కథానాయిక. ఈ స్పై థ్రిల్లర్ కోసం సినీప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరో 50 రోజుల్లో ఇది విడుదల కానున్న నేపథ్యంలో చిత్రబృందం కౌంట్‌డౌన్ మొదలుపెట్టింది.

సినిమాలోని ప్రధాన నటీనటుల సరికొత్త పోస్టర్లను సోషల్‌మీడియాలో పంచుకుంది. ఈ ప్రచార చిత్రాలను అభిమానులతో పంచుకున్న ఎన్టీఆర్.. 'బెట్ కాస్తున్నా.. ఇలాంటి వార్‌ను మీరెప్పుడూ చూసి ఉండరు. కౌంట్‌డౌన్ మొదలుపెట్టండి' అని పేర్కొన్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న స్పై





యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఆరో చిత్రమిది. 2019లో విడుదలైన 'వార్'కు కొనసాగింపుగా ఇది రూపొందుతోంది. ఆగస్టు 14న ఇది ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఈ సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ చిత్రాన్ని ఉద్దేశించి దర్శకుడు అయాన్ ముఖర్జీ ఇటీవల స్పందించారు. 'వార్'కు కొనసాగింపుగా వస్తోన్న చిత్రం కావడంతో 'వార్ 2' విషయంలో నాపై ఎంతో బాధ్యత ఉంది. ఇది నాకు దొరికిన గొప్ప అవకాశంగా భావిస్తున్నా. ఇలాంటి భారీ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు ఆనందిస్తున్నా. ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలను దృష్టిలో ఉంచుకొని దీనిని భారీ స్థాయిలో తీర్చిదిద్దుతున్నా' అని చెప్పారు.

'వార్ 2'కు సంబంధించిన సాంగ్ చిత్రీకరణలో భాగంగా గురువారం ఎన్టీఆర్ ముంబయి చేరుకున్నారు. ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో ఆయన్ని ఫొటోగ్రాఫర్లు క్లిక్ మనిపించారు. ఈక్రమంలో ఆయన చేతిలోని 'మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్' పుస్తకం అందరి దృష్టినీ ఆకర్షించింది.



# సరైన భాగస్వామి కోసం వెయిటింగ్



ప్రస్తుతానికి ఒంటరినే అంటున్న దంగల్ బ్యూటీ

నటుడు విజయ్ వర్మ, 'దంగల్' బ్యూటీ ఫాతిమా సనాషేక్ డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా ఫాతిమా పరోక్షంగా స్పందించారు. తాను ఇంకా సరైన భాగస్వామిని పొందలేదని, సింగిల్‌గానే ఉన్నట్లు చెప్పారు. ఆర్.మాధవన్, ఫాతిమా సనాషేక్ నటించిన చిత్రం 'ఆప్ జైసా కోయి' వివేక్ సోని దర్శకత్వంలో ప్రేమకథగా రూపొందింది. ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం ఇటీవల ముంబయిలో జరిగింది. ఇందులో పాల్గొన్న ఆమె ప్రేమ, రొమాన్స్ గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'ఒకరినొకరు గౌరవించుకోవడం.. ఇష్టాయిష్టాలను పంచుకోవడంలోనే నిజమైన ప్రేమ దాగి ఉంటుంది. అదే విధంగా కొన్ని విషయాల్లో సర్దుకుపోవాల్సి ఉంటుంది. అలా చేసినప్పుడే బంధాలనేవి సజావుగా సాగుతాయి' అని ఆమె చెప్పారు. దీనిపై ఓ విలేకరి స్పందిస్తూ.. 'వ్యక్తిగత జీవితంలో మీ భాగస్వామిని కనుగొన్నారా?' అని ప్రశ్నించగా.. 'ఇంకా అలాంటి వ్యక్తి నా జీవితంలోకి రాలేదు. నిజం చెప్పాలంటే, మన ఇష్టాలను అర్థం చేసుకొని మనకు గౌరవం ఇచ్చేవారు కేవలం సినిమాల్లోనే ఉంటారు' అని ఆమె బదులిచ్చారు. 'ఆప్ జైసా కోయి' సినిమా కోసం వర్క్ చేయడంపై మాట్లాడుతూ.. 'ఇదొక విభిన్నమైన ప్రేమకథా చిత్రం. దర్శకుడు చెప్పిన కథ నచ్చడంతో వెంటనే ఓకే చెప్పేశా. ఇలాంటి పాత్రను నేను ఎప్పుడూ పోషించలేదు. నా పాత్రలో ఎన్నో కోణాలు ఉంటాయి. మాధవన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం వస్తే ఎవరు మాత్రం అంగీకరించరు' అని బదులిచ్చారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా జులై 11న ఇది విడుదల కానుంది. హైదరాబాద్‌కు చెందిన విజయ్ వర్మ ప్రస్తుతం బాలీవుడ్‌లో నటుడిగా రాణిస్తున్నారు. సినిమాలు,

వెబ్ సిరీస్‌లు చేస్తున్నారు. 'లస్ట్ స్టోరీస్ 2' సమయంలో తమన్నాతో ఆయన ప్రేమలో పడిన విషయం తెలిసిందే. వ్యక్తిగత కారణాలరీత్యా వీరిద్దరూ విడిపోయినట్లు ఇటీవల కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే తన

తదుపరి ప్రాజెక్ట్ 'ఉల్ జలూల్ ఇష్క్' నటి ఫాతిమా సనాషేక్‌తో ఆయన డేటింగ్‌లో ఉన్నారంటూ కొన్ని రోజుల

నుంచి వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ కలిసి ఓ రెస్టరంట్ వద్ద కనిపించడంతో ఈ వార్తలు తెర పైకి వచ్చాయి.

# శరవేగంగా పెద్ది షూటింగ్

త్వరలో జాయిన్ కానున్న జాన్వీ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు కాంబోలో వస్తున్న సినిమా పెద్ది. మైత్రీ మూవీ మేకర్స్ గర్వంగా సమర్పించగా సుకుమార్ రైటింగ్స్ తో కలిసి వృద్ధి సినిమాస్ బ్యానర్ పై సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. స్పోర్ట్స్ ప్రధాన అంశంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను బుచ్చి బాబు భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నాడు. రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ను హీరోయిన్ గా నటిస్తోంది. ఆ మధ్య రిలీజ్ చేసిన పెద్ది ఫస్ట్ గ్లిమ్స్ ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో చెప్పక్కర్లేదు. మరోవైపు ఈ సినిమా షూటింగ్ ను చక చక చేసేస్తున్నారు. కొంత కాలంగా హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్స్ మధ్య యాక్షన్ సీన్స్ ఫినిష్ చేసారు. అలాగే టాకీ పోర్షన్ సీన్స్ కూడా చేస్తున్నారు.

హీరోయిన్ జాన్వీ కపూర్ జూలై 12న పెద్ది షూటింగ్‌లో తిరిగి జాయిన్ కానుంది. ఆ సమయంలో జాన్వీపై కొన్ని కీలకమైన రొమాంటిక్ సన్నివేశాలు మరియు రెండు పాటలను షూట్ చేయబోతున్నారు. ఇంకా దాదాపు 40 రోజుల చిత్రీకరణ మిగిలి ఉంది. హైదరాబాద్ లో షూటింగ్ ముగించి ఈ నెలాఖరు నుంచి ఢిల్లీలో షూటింగ్ చేసేందుకు షెడ్యూల్ ఎ÷-లాన్ చేసారు. దాదాపు ఓ ఒక వారం పాటు అక్కడ కీలక సీన్స్ తీయబోతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆర్సీ 16కి సంబంధించిన వర్క్ మొత్తం ఆగస్టు లోపు ఫినిష్ చేయాలని టా÷-గ్గ్ం÷ట్‌గా పెట్టుకున్నారట. ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న పెద్ది 2026 మార్చి 27 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది.

# కన్నప్ప టీమ్‌కు విషెస్ చెప్పిన మనోజ్



భారీ అంచనాల మధ్య పాన్ ఇండియా మూవీగా విడుదలవుతున్న 'కన్నప్ప' చిత్ర బృందానికి సినీ నటుడు మంచు మనోజ్ శుభాకాంక్షలు చెప్పారు. సినిమా భారీ విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్‌వేదికగా పోస్ట్ పెట్టారు. 'కన్నప్ప' చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్. ఈ సినిమా కోసం నాన్న, ఆయన టీమ్ ఎన్నో ఏళ్లు ఎంతో శ్రమను, ప్రేమను పెట్టింది. ఇది బ్లాక్ బస్టర్ హిట్ కావాలని ప్రార్థిస్తున్నా. మా లిటిల్ ఛాంప్స్ అరి, వివి, అవ్రామ్‌ల అందమైన జ్ఞాపకాలను బిగ్ స్క్రీన్‌పై చూడాలని ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నా. తనికెళ్ల భరణిగారి జీవితకాల కల జీవం పోసుకుని, శుక్రవారం విడుదలకానుండటం సంతోషంగా ఉంది. మంచి మనసున్న ప్రభాస్‌గారు, లెజెండరీ నటులు మోహన్‌లాల్ గారు, అక్షయ్‌కుమార్ గారు, ప్రభుదేవా గారు ఇలా ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా. వీళ్లంతా ఈ సినిమా కోసం చేసిన సాయం, చూపించిన ప్రేమ, నమ్మకం ఎంతో గొప్పవి. ఎప్పుడెప్పుడు సినిమా చూద్దామా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ఈ ప్రయాణానికి ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు, ప్రేమ ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. మంచు మనోజ్ పెట్టిన పోస్టులో ఎక్కడా కూడా తన సోదరుడు, 'కన్నప్ప' కథానాయకుడు మంచు విష్ణు పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం.



## కన్నప్పకు ఎపిలో టిక్కెట్ల రేట్లు పెంపు

అనేక అవాంతరాలను దాటుకుని మంచు విష్ణు కన్నప్ప సినిమా ఎట్టకేలకు విడుదలకు సిద్ధమవుతున్నది. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం అడ్వాన్స్ బుకింగ్స్ సైతం బుధవారం ప్రారంభమయ్యాయి. అయితే ఈ మూవీ టీంకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కన్నప్ప సినిమా టికెట్ రేట్ల పెంపునకు ప్రత్యేక అనుమతిని ఇచ్చింది. దీంతో మల్టీప్లెక్స్ మరియు సింగిల్ స్క్రీన్స్ లో రూ.50 వరకు పెరగనున్నాయి. పది రోజుల పాటు పెరిగిన రేట్లు చలామణిలో ఉండేలా వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే.. హయ్యర్ క్లాస్ టికెట్లకు మాత్రమే ఈ రేట్ల పెంపు వర్తించ నుంది. కింది క్లాస్ టికెట్ రేట్లు యధాతదంగానే ఉండనున్నాయి. దీంతో ఈ టికెట్ రేట్ల పెంపు అనంతరం సింగిల్ స్క్రీన్లలో టికెట్ ధర ?206.50, మల్టీప్లెక్స్‌లలో ?236 కానున్నాయి. ఈ రేట్ల పెరుగుదల వల్ల కన్నప్ప మేకర్స్‌కు చాలా ఉపశమనం లభించనుంది. కాగా తెలుగు ఫిల్మ్ చాంబర్ ద్వారా టికెట్ ధరల పెంపు కోసం ఏపీ గవర్నమెంట్ కు మంచు విష్ణు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం స్పందించి రేట్ల పెంపుకు అనుమతినిస్తూ జీవో ఇచ్చింది.



# నేడు ప్రేక్షకుల ముందుకు కన్నప్ప

అద్భుతమైన చిత్రం అంటూ నిర్మాత కోన వెంకట్ కితాబుమంచు విష్ణు ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'కన్నప్ప' జూన్ 27న శుక్రవారం ప్రేక్షకుల ముందుకురానుంది. భారీ తారాగణంతో రూపొందిన ఈ చిత్రంపై మంచు విష్ణు, మోహన్‌బాబులు భారీ ఆశలు పెట్టుకున్నారు. భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ మూవీ నేటి తరానికి సందేశాత్మకం కావాలన్న ఆలోచనతో నిర్మించారు.

ఇదిలావుంటే టాలీవుడ్ నిర్మాత కోన వెంకట్ రివ్యూ ఇచ్చారు. సినిమా కంటెంట్ తననెంతో ఆకట్టుకుందని పోస్ట్ పెట్టారు. 'కన్నప్ప' ముందుగానే చూడడం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నాను. సినిమా కంటెంట్ ఆసక్తికరంగా ఉంది. ఇందులో ఆశ్చర్యపరిచే సన్నివేశాలు ఎన్నో ఉన్నాయి. చివరి అరగంట ప్రేక్షకులు మంత్ర ముగ్ధులవుతారు. ప్రభాస్ దీనికి ప్రత్యేక ఆకర్షణ. చివరి 20 నిమిషాల్లో విష్ణు అద్భుతంగా నటించారు. ప్రేక్షకులంతా ఆయన నటన గురించి కచ్చితంగా మాట్లాడుకుంటారు. ఎన్నో సంవత్సరాల తర్వాత మోహన్‌బాబు కూడా అందరికీ గుర్తుండిపోయే పాత్రలో కనిపించారు. ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని.. ఈ కష్ట సమయంలో ఇండస్ట్రీకి మరిన్ని లాభాలు అందిస్తుందని ఆశిస్తున్నా' అని పోస్ట్ పెట్టారు. విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా సిద్ధమైంది. దాదాపు పదేళ్ళుగా ఆయన దీనికోసం వర్క్ చేశారు. ముకేశ్ కుమార్‌సింగ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో ఆయన టైటిల్ పాత్ర పోషించగా.. రుద్రగా ప్రభాస్, కిరాతగా మోహన్‌లాల్, శివుడిగా అక్షయ్‌కుమార్, పార్వతిగా కాజల్ అగర్వాల్ నటించారు. భారీ బ్జడెట్‌తో మోహన్‌బాబు దీన్ని

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,